జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 10 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## భారత్‌కు తాలిబాన్ మంత్రి

- ప్రయాణ నిషేధం మినహాయింపు..
- అమిర్ ఖాన్ అధికారికంగా భారత్‌లో జరుపుతున్న తొలి పర్యటన
- ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు, పలు ప్రాంతీయ అంశాలపై చర్చించేందుకు వారం రోజుల పాటు ఆయన భారత్‌లో పర్యటన
- ఇరు దేశాల దౌత్య సంబంధాలు, ప్రాంతీయ సమస్యలపై చర్చలు

# మళ్లీ భూసేకరణా?

- అమరావతిలో భూసేకరణ పై ఫోకస్
- రైతులు ఇవ్వని భూములను సేకరించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు
- 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ భూములను ప్రాజెక్టుల అవసరాలకు అనుగుణంగా సేకరించనున్నారు
- 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేయనున్నారు.
- ఈ లెక్కన 2800 ఎకరాల భూమి ఇంకా సమీకరణలు ఇవ్వాల్సి ఉంది



**విజయవాడ**

అమరావతి రాజధానిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అమరావతిలో భూసేకరణ పై ఫోకస్ చేసింది. రైతులు ఇవ్వని భూములను సేకరించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ భూములను ప్రాజెక్టుల అవసరాలకు అనుగుణంగా సేకరించనున్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేయనున్నారు. గతంలో నోటిపై చేసిన 343.36 ఎకరాల భూసేకరణను ఉపసంహరించి.. కోర్టు కేసులను పరిష్కరించడానికి సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. ఈ లెక్కన 2800 ఎకరాల భూమి ఇంకా సమీకరణలు ఇవ్వాల్సి ఉంది. గుంటూరు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.అమరావతి రాజధానికి సంబంధించి భూ సమీకరణలో - మిగతా3లో



## రాష్ట్ర అభివృద్ధికి జగన్ వ్యతిరేకి

- డాక్టర్ అవ్వాలనే పేద విద్యార్థుల కలలకు జగన్ అడ్డుగా నిలుస్తున్నాడు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ కోటాకు 50శాతం సీట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది జగన్ ప్రభుత్వం కాదా?
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఎందుకు ఖర్చుపెట్టలేదని ప్రశ్నించిన మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి**

పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంపదను దోచుకున్న దోపిడీ పాలనకు ప్రతిరూపమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రజల సంక్షేమం కంటే వ్యక్తిగత లాభాలు, కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన జగన్ పాలనను ప్రజలు మరచిపోలేరన్నారు. జగన్ రెడ్డి రాష్ట్ర - మిగతా3లో



## భారత అభివృద్ధిపై యూకే ప్రధాని ప్రశంసలు

- ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు కౌంటర్
- భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది
- 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోంది
- ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.




## ఆసక్తికరం... బీహారీయం

- గత ఎన్నికల కంటే భిన్నంగా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు
- ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది
- బీహార్‌లో సీట్ల పొత్తుపై అటు ఎన్డీఏ కూటమి, ఇటు ఇండి కూటమి కసరత్తు వేగవంతం
- చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనలో భారతీయ జనతా పార్టీ, జేడీయూ పార్టీలు
- అయితే 40 సీట్లు ఇవ్వకుంటే ప్రశాంత్ కిశోర్‌తో పొత్తుకు చిరాగ్‌పాశ్వాన్ రెడీ అవుతున్నట్టు వార్తలు

### నకిలీ మద్యం సరఫరాను నియంత్రించేందుకు

## కట్టుదిట్టమైన చర్యలు

- నకిలీ మద్యంపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై బిఎన్ఎస్ సెక్షన్ల కింద చర్యలు
- ములకల చెరువు కల్తీ మద్యం చర్యలు తప్పవు
- రాష్ట్ర ఎక్సైజ్,భూగర్భ గనుల శాఖా మంత్రికొల్లు రవీంద్ర



**అమరావతి**

రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎక్సైజ్ మరియు భుగర్భ గనుల శాఖామాత్యులు కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈమేరకు గురువారం ఎపి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం నివారణకు ఎక్సైజ్ శాఖలోని ఎన్ఫోర్సుమెంట్ విభాగం సమర్ధవంతంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. నవోదయం కింద ఇప్పటికే 21 జిల్లాలను సారా రహిత జిల్లాలుగా చేయడం జరిగిందని - మిగతా3లో

### మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడాన్ని

## వ్యతిరేకిస్తున్నాం

- మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే..
- 'పేదవారికి వైద్యం ఎలా అందుతుంది?'
- ఏడాదికి 150 మెడికల్ కాలేజీ సీట్లను అందుబాటులోకి తెచ్చాం
- అలాంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే పేదవారికి వైద్యం ఎలా అందుతుంది
- చంద్రబాబు పేదవాడికి అన్యాయం చేస్తున్నారు
- విజయనగరం,పాదేరు మెడికల్ కాలేజీలు క్లాసులు ప్రారంభమయ్యాయి
- చంద్రబాబును అడుగుతున్నాం.. చంద్రబాబు ఉత్తరాంధ్రలో నాలుగు మెడికల్ కాలేజీల పరిస్థితుల ఇవి



**నర్సీపట్నం**

ప్రజారోగ్యం, రాష్ట్ర పిల్లల భవితవ్యానికి గొడ్డలి పెట్టులా మారిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈరోజు(గురువారం, అక్టోబర్ 9వ తేదీ) నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించిన వైఎస్ జగన్.. చంద్రబాబు చేస్తున్న ప్రైవేటీకరణ కుట్రలను ఎండగట్టారు. - మిగతా3లో



## కొన్ని పార్టీలు ఎస్ఐఆర్‌కు సహకరించడం లేదు

- తప్పుడు కథనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి
- అంతకుముందు ప్రతిపాదిత జాబితాలో పేరు ఉండి, తుది జాబితాలో తొలగించిన 3.36లక్షల ఓటర్ల వివరాలను అందజేయాలి
- ఈ అంశం గందరగోళంగా ఉందని, వీరికి అప్పీలు చేసుకునే అవకాశం కల్పించాలని స్పష్టం

# మాటిస్తున్నా.. ఉప్పాడలో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తా

- చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి
- వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నాం
- పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉంది
- రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది



**కాకినాడ**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' - మిగతా3లో

# బోధనేతర పనులు బహిష్కరిస్తూ మెమోరాండం సమర్పించిన ఫ్యాప్టో

**రాయచోటి అక్టోబర్ 09 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వలన బోధనా సమయం హరించుకుపోతున్నదని, ఉపాధ్యాయులకు కూడా బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని క్యాప్టో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ హరిబాబు డిమాండ్ చేశారు. ఈరోజు సాయంత్రం ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బోధనేతర పనులు బహిష్కరణ మెమోరాండంను అన్నమయ్య జిల్లా గౌరవ కలెక్టర్ గారికి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు ధఫాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా, ఏమాత్రం పట్టించుకోనందున అక్టోబర్ 7వ తేదీ విజయవాడ ధర్నా చౌక్ నందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన "పోరుబాట" కార్యక్రమంలో బోధనేతర పనులను 2025 అక్టోబర్ 10 వ తేది నుండి బహిష్కరించాలని, కేవలం బోధనకే పరిమితమై బోధనలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు యూ అందించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకమునకు సంబంధించిన పనులు మాత్రమే ఉపాధ్యాయులు చేపడుతారని, మూల్యాంకనానికి సంబంధించి పరీక్షల నిర్వహణ తప్ప, ఏ ఇతర బోధనేతర పనులను గాని అనవసరమైన గూగుల్ షీట్స్ నింపడం గాని, విద్యాశక్తి, జిఎస్టి 2.0 లాంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలను గాని చేపట్టబోమని తెలియజేశారు. వీటికి కారణం మాకు



రావలసిన నిజాయితీగా పిఆర్సి ఐఆర్ డిఏలు మాకు ఇవ్వకుండా మాచేత వెట్టిచాకిరి చేస్తున్న ఈ ప్రభుత్వానికి ఖండిస్తూ మా బాధ్యతలు మాత్రమే మేము నిర్వహిస్తూ ఇతర కార్యక్రమాలలో నిర్వహించమని తెలియజేస్తున్న తరుణంలో రాష్ట్ర ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు బహిష్కరణ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని తద్వారా తమ హక్కులు సాధించుకోవాలని ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కో-ఛైర్మన్లు శివారెడ్డి, సిబాతుర్రహ్మాన్, పి. మహమ్మద్ ఇలియాస్, కోశాధికారి జాఫరుద్దీన్, ఫ్యాప్టో నాయకులు సురేంద్రరెడ్డి, టి. శివారెడ్డి, రెడ్డెయ్య, దావుద్దీన్, అంజద్ బాషా, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జి ఎస్ టి 2.0 సంస్కరణల ఫలాలు ఇంటింటికి చేర్చాలి..

- జీఎస్టీ 2.0తో ప్రజలు, వ్యాపారస్తులు చాలా సంతోషంగా ఉన్నారు...!
- ప్రధాని నరేంద్ర మోడి చేపట్టిన జీఎస్టీ సంస్కారణలు దేశ వ్యాప్తంగా ప్రజలకు దసరా కానుక లాంటివి....!
- సూపర్ సిక్స్ అమలుతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్టంలో సంక్షేమ పాలన కొనసాగిస్తుంది...!
- జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా దాదాపు 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయి....!- జీఎస్టీ తగ్గడం వల్ల ప్రతి కుటుంబానికి నెలకు 15 వేల వరకు ఆదా అవుతుంది.





**కొడవలూరు అక్టోబర్ 09(ప్రజా జ్యోతి న్యూస్)** - రాజుపాళెంలో జి ఎస్ టి 2.0 ప్రయోజనాలపై ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. కొడవలూరు మండలం రాజుపాళెం గ్రామంలో ఆమె వ్యాపారస్థులకు, ప్రజలకు జి ఎస్ టి 2.0 ప్రయోజనాలపై అవగహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జి ఎస్ టి 2.0 సంస్కరణలకు సంబంధించిన వివరాలతో కూడిన ప్ల కార్డులు ప్రదర్శిస్తూ వ్యాపార కూడలిలో చిన్నపాటి ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారు షాపుల వద్దకు వెళ్లి ఏ ఏ వినియోగ వసతులపై ఎంత శాతం జి ఎస్ టి తగ్గింది అనే విషయాన్ని అటు వ్యాపారస్థులకు ఇటు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని నేడు 2 స్లాబులకు తీసుకు రావడం పట్ల వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, ధన్యవాదాలు తెలిపారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికెళ్లి 2. 0 ప్రయోజనాలను ప్రజలకు విడమర్చి చెప్పాలన్నారు. గతంలో వ్యవసాయ ట్రాక్టర్ల పై 12 శాతం వున్న ఇప్పుడు 5% శాతానికి తగ్గించారని, ట్రాక్టర్ల టైర్లు, ఇతర స్పేర్ పార్ట్స్ పై 18 శాతం వున్న ప్రస్తుతం 5 శాతానికి తగ్గిందన్నారు. హార్వెస్టర్, రోటావేటర్ లాంటి వ్యవసాయ పరికరాలు, ఫర్టిలైజర్సు మరియు పురుగు మందులు, డ్రిప్ ఇరిగేషన్ కు సంబంధించిన స్ప్రింక్లర్ల పై గతంలో 12 నుంచి 18 శాతం వున్న యిప్పుడు 5 శాతానికి తగ్గించిన విషయాన్ని ఆమె ప్రజలకు తెలిపారు. గతంలో బియ్యం. ఉప్పు, పప్పు, పాలు, గుడ్లు తదితర ఆహార వస్తువులపై 5 శాతం వున్న ని ఇప్పుడు పూర్తిగా మినహాయించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులు ఉపయోగించే నోట్ బుక్స్, పెన్స్ లాంటి స్టేషనరీ ఉత్పత్తులపై గతంలో 5 నుంచి 12 శాతం వున్న ని పూర్తిగా తొలగించి జీరో జాబితాలో చేర్చారన్నారు. సామాన్యులు ఉపయోగించే 83 రకాల వస్తువుల మీద తగ్గడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయన్నారు. గతంలో లైఫ్ ఇన్సూరెన్స్ మీద వున్న 18 శాతం క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధి ఔషధాలపై వున్న12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించారన్నారు. తగ్గడం వల్ల ప్రతి కుటుంబానికి నెలకు 15 వేల వరకు ఆదా అవుతుందన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యంగా కేంద్రం 2.0ను ప్రవేశపెట్టగా.. స్వర్ణాంధ్ర 2047 దిశగా సీఎం చంద్రబాబు సంక్షేమం మరియు అభివృద్ధి దిశగా అడగలు వేస్తున్నారని 16 నెలల కూటమి పాలనలో జరిగిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి నాయకులు మందపాటి రమణారెడ్డి, సిద్దార్ధ, బాబ్జి, ఎల్లం దయాకర్ నాయుడు, టిడిపి ఉపాధ్యక్షులు కరకట్ట మల్లికార్జున, నాయకులు ఆరె విల్సన్, మండల ఎస్సి సెల అధ్యక్షులు కరకట్ట సోమేశ్వరరావు, మహిళా నాయకురాలు మల్లి లక్ష్మి టిడిపి క్లస్టర్, మరియు యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# వైసిపి కుట్రలపై కదం తొక్కిన దళిత నేతలు

**దేవలం పల్లి లో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం పై రాజంపేటలో టిడిపి దళిత నేతల ర్యాలీ**





**రాజంపేట అక్టోబర్ 09 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాజంపేట ఆర్ఎస్ రోడ్డు నుంచి ఆర్ అండ్ బి బంగ్లా సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ దారి పొడవున వైసిపి డౌన్ డౌన్ పులివెందుల ఎమ్మెల్యే డౌన్ డౌన్ నినాదాలువైసీపీ నేతలే అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి దాన్ని తెలుగుదేశం పార్టీ వర్గీయులపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన తెలిపిన టిడిపి నేతలు.వైసీపీ ప్రభుత్వంలో దళిత డాక్టర్ సుధాకర్ మాస్కులు అడిగిన పాపానికి చిత్రహింసలు పెట్టి చంపిన పాపం ఎవరిది, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబుకు రాచ మర్యాదలు చేసిన జగన్ రెడ్డి దళితులపై ఏదో ప్రేమ వలకబోసినట్లు నటించడం జగన్ రెడ్డికి అలవాటు వైసిపి నాయకులు చేస్తున్న కుట్రల్లు విధ్వంసాలు అరాచకాలు చేసి కూటమి ప్రభుత్వంపై నెట్టడం ప్రజలు గమనించాలి.డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసినరాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి మంద శీను.రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం.తెలుగుదేశం పార్టీ కార్యాలయం


## 10 వ తేదీ నుండి బోధనేతర పనులు బహిష్కరణ

**కర్నూలు జిల్లా ఫ్యాప్టో**



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 09** అక్టోబర్ 7వ తేదీన విజయవాడ పోరుబాట నందు రాష్ట్ర ఫ్యాప్టో రాష్ట్ర వ్యాప్తంగా ది.10-09-25 నుండి బోధనేతర మరియు విద్యాశక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు తీర్మానించిన కారణంగా రాష్ట్ర ఫ్యాప్టో తీర్మానం మేరకు నేటి సాయంత్రం కర్నూలు జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ భాస్కర్ ఆధర్వ్యం లో కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారిణి శ్రీమతి వెంకట నారాయణమ్మ గారికి మరియు కర్నూలు జిల్లా విద్యాధికారి శామ్యూల్ పాల్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.రేపటి రోజు నుంచి కర్నూలు జిల్లా లోని అన్ని పాఠశాల ల యందు హాజరు మరియు విద్యార్థుల భోజన పథకం సంబంధించిన ఆన్లైన్ పని తప్ప మిగతా బోధనేతర పనులు అన్నింటినీ పూర్తిగా బహిష్కరించడం జరుగుతుందని , ఉపాధ్యాయులు గా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించటానికి కృషి చేస్తాం అని, గూగుల్ షీట్ సమాచారం పంపడం, ఆన్లైన్ సమావేశాలు మొదలైన బోధనేతర పనులు అన్నింటినీ బహిష్కరిస్తామని నాయకులు కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారిణి గారికి మరియు కర్నూలు జిల్లా విద్యాధికారికి వ్రాత పూర్వకంగా మరియు ప్రత్యక్షంగా తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమం యందు నవీన్ పాటిల్ (యు టి ఎఫ్), గోకారి ( ఎస్ టి యు), జనార్ధన్ (ఎస్ టి యు)మరియానందం(ఎ పి టి ఎఫ్ 1938), మధుసూదన్ రెడ్డి (అప్టా ), హుస్సేన్ (ప్రధానోపాధ్యాయ సంఘము),నందీశ్వరుడు(బి టి ఎ), రోశన్న (డి టి ఎఫ్) మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మాడ పూరి వారి వివాహ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి



**నందలూరు అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** నేడు గురువారం నందలూరు మండలం రైల్వే కమ్యూనిటీ హాల్ నందు జరిగిన మాడ పూరి వారి సుబ్బరాయుడు గారి కుమారుడు కార్తీక్ వధువు ప్రశాంతి వారి వివాహ కళ్యాణ మహోత్సవమునకు హాజరై పసుపు పచ్చని రక్షింతలు వేసి వారిని ఆశీర్వదించి దీవించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లి మున్సిపల్ మేనేజర్ మనోహర్‌కు కమిషనర్‌గా పదోన్నతి




**మదనపల్లి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** మదనపల్లి మున్సిపల్ మేనేజర్ పి.ఆర్. మనోహర్‌కు కమిషనర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు.మనోహర్ గతంలో పుంగనూరు, కదిరి మున్సిపాలిటీ లలో మేనేజర్‌గా, అలాగే బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్‌గా పనిచేశారు. మున్సిపల్ శాఖ పనితీరుపై పూర్తి అవగాహన కలిగిన అధికారి గానూ, ఎక్కడ పనిచేసినా అభివృద్ధికి కృషి చేసినవారిగా పేరు తెచ్చుకున్నారు. నీతి, నిజాయితీతో పని చేసే అధికారిగా గుర్తింపు పొందిన మనోహర్‌కు ఇప్పుడు కమిషనర్ పదోన్నతి రావడంతో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన ఏ మున్సిపాలిటీకి బదిలీ అవుతారో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన రితేష్ రెడ్డి



**బద్వేల్ అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం లోని వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురికి మంజూరైన 28,24,385 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బద్వేల్ టీడీపీ ఇన్చార్జి రితేష్ రెడ్డి గురువారం నాడు బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా పేదలు అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడకూడదని అభ్యర్థించిన ప్రతివారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేస్తూ చంద్రబాబు నాయుడు పెద్ద మనసు చాటుకుంటున్నారని కొనియాడారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 400 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సాయం చేశారన్నారు. రాష్ట్రంలో ఎవరైనా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ వైద్యం చేయించుకున్న ధ్రువీకరణ పత్రాలతో సంప్రదిస్తే తప్పక సీఎం సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరు చేస్తామన్నారన్న విషయాన్ని రితేష్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు నాగ భూషణం, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు దాడుల నుండి రక్షణ కల్పించాలి

**!సిఐటియు డిమాండ్**

**వైఎస్ఆర్ కడప జిల్లా అక్టోబర్ 09 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** నిన్న నంద్యాల లో నేడు కడప లోని దువ్వూరు లో ఏపీఎస్ఆర్టీసీ, లోని అద్దె బస్ డ్రైవర్ లను బస్ ఆపలేదని డ్రైవర్ లను విచక్షణ లేకుండా దారుణం గా కొట్టి గాయపరచడం, కడప ,కోడూరు సెట్టిగుంట, రాజంపేట లలో డ్రైవర్ లకు భద్రత కల్పించాలని అద్దె బస్ డ్రైవర్లు ( హయ్యర్ బస్ డ్రైవర్లు ) ఆందోళన చేశారు. ప్రభుత్వం మహిళలకు బస్సు ఉచిత పాసు విధానం తీసుకొచ్చిన తర్వాత, పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, బస్సులో తగినన్ని లేకపోవడంతో, హైర్ బస్ ఫుల్ కావడం, ఎక్కడపడితే అక్కడ ఆపడం, బస్సు నిండిందని, ఆపనిచోట్ల, డ్రైవర్లపై విచక్షణారహితంగా దాడులు చేస్తున్నారని, దీన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. చంద్రశేఖర్ ఓ ప్రకటనలో ఖండించారు. ఎక్స్ప్రెస్ లో, పల్లె వెలుగు, బస్సుల సంఖ్య పెంచాలని, డ్రైవర్లకు, కండక్టర్లకు రక్షణ కల్పించాలని, దాడులు చేసిన వారిపై కేసుల నమోదు చేసి అరెస్టు చేసి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పీలేరు వైద్యశాలలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయి

**ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, పోలీస్ అధికారులు తక్షణం స్పందించాలి**

**వైద్యశాలకు అండగా ఉన్న అధికారులను వెంటనే విధులనుంచి తొలగించాలి**

**ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దెల అమృత్ తేజ డిమాండ్**





**పీలేరు అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పీలేరు పట్టణంలోని కొంతమంది ప్రముఖ వైద్యశాలలు మానవతా విలువలను మర్చిపోయి వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దెల అమృత్ తేజ తీవ్రంగా ఆక్షేపించారు.అన్నమయ్య జిల్లా కె.వి.పల్లి మండలానికి చెందిన మైనర్ బాలిక పీలేరు లోని ఒక ప్రైవేట్ వైద్యశాలలో ప్రసవించిన తర్వాత శిశువును ఇవ్వకుండా వేధింపులకు గురి చేసిన ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వైద్యశాల యాజమాన్యం, సంబంధిత వైద్యులు బాలికకు న్యాయం చేయకుండా ఆమె గర్భానికి కారణమైన వ్యక్తి కుటుంబ సభ్యులతో కుమ్మక్కై శిశువును నిర్బంధించారని ఆరోపించారు.ఈ ఘటనపై ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి స్వయంగా విచారణ జరిపి సుమోటో కేసు నమోదు చేయాలని అమృత్ తేజ డిమాండ్ చేశారు. పీలేరు పట్టణంలోని గత వారం రోజుల సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలిస్తే నిజాలు బయటపడతాయని తెలిపారు. అలాగే, వైద్యశాలకు అండగా ఉన్న ఆరోగ్యశాఖ అధికారులను గుర్తించి వెంటనే విధులనుంచి తొలగించాలని, లేనిపక్షంలో ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. మానవతా విలువలను కాపాడటంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం అంగీకారదాయకం కాదని ఆయన స్పష్టం చేశారు.

# కూటమి వైఫల్యాలపై శంఖానాదం పూరించాలి

**ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**కమిటీలను బలోపేతం చేయాలి**
**రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
**రాజంపేట ఆకేపాడు ఎస్టేట్ నందు జరిగిన అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి విస్తృతస్థాయి సమావేశంలో**
**వైఎస్ఆర్ సీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**





**రాజంపేట అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** కూటమి వైఫల్యాలపై శంఖానాదం పూరించాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాజంపేట ఆకేపాడు ఎస్టేట్ నందు గురువారం జరిగిన అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పాల్గొనగా, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ అన్నమయ్య జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి జిల్లా నలుమూలలా నుంచి పెద్దయెత్తున తరలిరావడం ఆనందంగా ఉందన్నారు.పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్త భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. కమిటీలను త్వరితగతిన పూర్తిచేసి, క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. పుంగనూరు నియోజక వర్గంలో 14 వేల మందితో వైఎస్ఆర్ సిపి కమిటీల నియామకం పూర్తి చేయడం అభినందనీయం ,ఆదర్శనీయమన్నారు. పార్టీకి పనిచేసే కార్యకర్తలు ,నాయకులను గుండెల్లో పెట్టుకుంటామని పార్టీ అధినేత వైఎస్ జగన్ చెప్పారని ఆయన గుర్తుచేశారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో ములకల చెరువులో రోజుకు 3 వేల కేసులు అంటే 1.40 లక్షల బాటిళ్ల కల్తీ మద్యం తయారవుతోంద న్నారు. ఈ బాటిల్ తయారీకి కేవలం రూ 10 మాత్రమే ఖర్చవుతుందన్నారు.అంటే రోజుకు 1.50 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు.ఇలా ఒక ములకల చెరువు ఒకటే కాదని,ఇబ్రహీంపట్నం, కందుకూరు,నర్సీపట్నం తదితర ప్రాంతాలలో కల్తీ మద్యం పట్టుబడిందన్నారు. మహిళల పై అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలును అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలం మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. గండికోట, నంది కొట్కూరు తదితర ప్రాంతాలలో జరిగిన ఘటనలలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన అనేక హామీలు అధికారం చేపట్టి ఏడాదిన్నర దాటినా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. జిల్లాల పునర్విభజన తర్వాత జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండాలనే ఉద్దేశ్యంతో 17 మెడికల్ కాలేజీలను వైఎస్ జగన్ తీసుకువచ్చారన్నారు.పేద వాడికి కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు.

# ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందించాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రాయచోటి అక్టోబర్,09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ప్రజల నుంచి వివిధ అంశాలపై సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, మూడంచల గ్రామం మరియు వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆసుపత్రుల సేవలు, రీ సర్వే, తదితర సేవలపై సమీక్షిస్తూ ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని సూచించారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రులలో మందుల కొరత ఉండరాదని, ఈ-ఔషధీ లో మందుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయంపై సమీక్షిస్తూ ఈ-పంట వివరాలు నమోదు చేసి పౌరసరఫరాల శాఖ ద్వారా బియ్యం సేకరణ జరగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతుల పింఛన్లకు సంబంధించి అప్పీళ్ల పై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. మూడంచెల గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నంది సర్కిల్లో హెూటల్ కు కేటాయించిన మున్సిపల్ భూమి లీజును రద్దు చేయాలి...

**... ఆ స్థలాన్ని అన్నా క్యాంటీన్ కు కేటాయించాలి...**
**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం..**

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** నిత్యం వేలాదిమంది పర్యాటకులతో కిటకిటలాడే కపిల తీర్థం నంది సర్కిల్లో ఉన్న నగరపాలక సంస్థ భూమిని హెూటల్ కు కేటాయించిన లీజును వెంటనే రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం కోరారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతలు అక్రమంగా ఆ ప్రభుత్వ భూమిని 99 సంవత్సరాల లీజుకు కేటాయించడం సబబు కాదన్నారు. ఆ స్థలంలో ఏర్పాటుచేసిన హెూటల్ స్థలాన్ని వైయస్సార్సీపి కి చెందిన వ్యక్తులకు కేటాయించారని, ఉన్న ఆ స్థల అక్రమ లీజ్ ను వెంటనే రద్దుచేసి ప్రజాప్రయోజనాల దృష్ట్యా అన్న క్యాంటీన్ కోసం ఆ స్థలాన్ని తిరిగి కేటాయించాలని కోరామన్నారు. నంది సర్కిల్ లోని అక్రమ లీజు భూమి విషయమై 2024 జులై నెలలో తాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లానని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లేఖ రాయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ స్థల విషయంపై ఎస్పీకి కూడా తాను ఫిర్యాదు చేశానని త్వరలోనే అసత్యపు వార్తలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్న వారిని అరెస్టు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆ స్థల అక్రమ లీజును వెంటనే రద్దుచేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయముతో పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న లక్ష్యంతో వేలాదిమంది స్థానికులు యాత్రికులు భక్తులు సంచరించే ప్రాంతంలో పరిశుభ్రమైన ఆహారాన్ని అందించేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు కోసం ఆ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఇప్పటికే ఆ స్థల విషయంపై ప్రజా మద్దతు ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఆ భూమి అక్రమ వీధిలో పాల్గొన్న అధికారులు రాజకీయ వ్యక్తుల పాత్రలపై పారదర్శకంగా



విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న వారిపై పరువు నష్టం ధావ వేస్తానని డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు.

# ప్రధాని పర్యటన కు పకడ్బంది భద్రత ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించిన...

**కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.**





**(ప్రజాజ్యోతి న్యూస్ ) కర్నూలు అక్టోబర్ 09** ఈ నెల16 వ తేదీన కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. ఈ సంధర్బంగా గురువారం కర్నూలు ఓర్వకల్లు మండలం , నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో బహిరంగ సభ ప్రాంతం దగ్గర ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మాట్లాడుతూ... ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి సెక్టారు కు ఇంచార్జ్ లుగా , భద్రతా పర్యవేక్షణ అధికారులుగా పోలీసు ఉన్నతాధికారులు ఉంటారన్నారు. సిఐలు,ఎస్సైలు లైజనింగ్ ఆఫీసర్లుగా ఉంటారన్నారు. భద్రతా పరంగా ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూడాలన్నారు. అధునాతన సాంకేతికత పరిజ్ఞానం వినియోగించాలన్నారు.అనంతరం హెలిప్యాడ్ ప్రాంతాలు , వివిఐపి కాన్వాయ్ పర్యటించే ప్రాంతాలు,వివిఐపి గ్యాలరీలు, పబ్లిక్ గ్యాలరీలను జిల్లాఎస్పీ గారు పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్,డిఎస్పీలు స్పెషల్ బ్రాంచ్ అధికారులు,సిఐలు,ఆర్ ఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఆర్థిక సంస్థ,

**అర్హులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు హోము కేర్ నర్స్ ఉద్యోగముల కొరకు ధరఖాస్తులు ఆహ్వానించ బడుచున్నవి.**

**రాయచోటి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అర్హులైన నిరుద్యోగ మైనార్టీ యువతకు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శికులు) హోము కేర్ నర్స్ ఉద్యోగముల కొరకు ఓవర్సీస్ మెన్ పవర్ కంపెనీ అఫ్ ఆంధ్రప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ద్వారా ఖతర్ దోహా నందు ఉద్యోగ అవకాశంలు కల్పించబడును. అర్హతలు:- బి.యస్సి. (నర్సింగ్) / జి.ఎన్.ఎం. (నర్సింగ్) అర్హత కలిగి, వయస్సు 21 నుండి 40 కలిగి, స్త్రీ/ పురుష అభ్యర్థులు, 2 సంవత్సరాల అనుభవం కలిగి యుండవలెను. పని కాలం 12 గంటలు /రోజు/6 రోజులు/వారం యుండును. జీతం: ఖతర్ 5250 రియాల్ నెలకు (రూ.1,20,000/-లు), కాంట్రాక్ట్ వ్యవధి 2 సంవత్సరాలు. అదనపు సదుపాయాలు:- టాక్స్ ఫ్రీ శాలరీ తగ్గింపులు ఉండవు, నివశించుటకు, మెడికల్, ట్రాన్స్పోర్ట్ , ఫ్రీ వీసా, ఫ్లైట్ ఛార్జ్స్ (సెలెక్ట్ అయినవారికి), లీవ్ బెనిఫిట్స్ 20 రోజులు సంవత్సరం నకు కల్పించబడును. బోజనం మరియు సర్విస్ చార్జీలు రూ.30,000/- లు జి.యస్.టి. అభ్యర్థి భరించవలెను. కావలిసిన సర్టిఫికేట్స్:- 1. పాస్ పోర్ట్ 2. విద్యార్హతలు సర్టిఫికేట్ 3. అనుభవం సర్టిఫికేట్. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను నేరుగా , 39-3-1, 3, 520010 నకు పంపగలరు. దరఖాస్తులు చేరుటకు చివరి తేది:12.10.2025 తేది:13.10.2025. జరుగు స్థలం:- 520008.వివరముల కొరకు ఫోన్ నెం. 08562-241137 మరియు 9290448452 9515835805 కు సంప్రదించవలెను.

## చే ఫ్యాషన్ కాదు పోరాటాల స్ఫూర్తి




**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 09** చేగువేరా ఫ్యాషన్ కాదని పోరాటాల స్ఫూర్తి అని సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శిలు బి గిడ్డయ్య,గౌస్ దేశాయ్ కొనియాడారు చేగువేరా 58 వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిఆర్ భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దయ్య గౌస్ దేశాయ్ మాట్లాడుతూ చేగువేరా ఉద్యమ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తారీఫ్ లకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమాల కొనసాగిస్తామని ఈ ఉద్యమంలో విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా యుద్ధాలకు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, ఎన్ లెనిన్ బాబు, జిల్లా సీనియర్ నాయకులు జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి సిపిఎం జిల్లా నాయకులు రాధాకృష్ణ, నారాయణ, నగర కార్యదర్శిలు రాజశేఖర్, రాముడు, ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి నాగన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు నగరనాయకులు కళాకారు తదితరులు పాల్గొన్నారు

## ఓట్ చోర్ గద్దీ చోడ్ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి**



**వీరబల్లి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఏఐసీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఓట్ చోర్ గద్దీ చోడ్' కార్యక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి అన్నారు.వీరబల్లి మండలంలోని మట్లి పంచాయతీ పరిధిలోని అసాదివాండ్లపల్లిలో గురువారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన ఓటర్ జాబితాలో ఎక్కడైనా దొంగ ఓట్లు నమోదయితే వెంటనే పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దడంలో ఎన్నికల సంఘం విఫలమైందని ఆయన విమర్శించారు. "ఓట్ చోర్, గద్దీ చోడ్" నినాదాన్ని గ్రామీణ ప్రాంతాల వరకూ విస్తరించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు భాస్కర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మద్దిరేవులలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 9, ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** మద్దిరేవుల గ్రామపంచాయతీ సచివాలయం లోని నీ హెల్త్ సబ్ సెంటర్లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించబడింది. సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సూపర్ జీఎస్టీ ద్వారా వైద్య వ్యయాలు, ఔషధాలు, ల్యాబ్ పరీక్షలపై తగ్గిన సుంకం గురించి ప్రజలకు వివరించారు. పంచాయతీ కార్యదర్శి రజినీస్ రెడ్డి గ్రామస్థులకు తేడాలను, తగ్గిన ధరలను వివరించి వీడియోలుగా ప్రభుత్వ వెబ్సైట్లో పొందుపరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక హెల్త్ వర్కర్లు, ఇన్సూరెన్స్ ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రతి ఒక్కరికీ అలవాటు కావాలి

**మయాన మహమ్మద్ అలీ పఠాన్, షేక్ అతావుల్లా**




**రాయచోటి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ఎంతో ముఖ్యమని మయాన మహమ్మద్ అలీ పఠాన్, షేక్ అతావుల్లా సూచించారు. రాయచోటి పట్టణానికి చెందిన సావిత్రి అనే మహిళకు విజయ హాస్పిటల్లో రక్తం అత్యవసరంగా అవసరమైంది. వెంటనే అమానత్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు షేక్ అతావుల్లా ని సంప్రదించారు. వారు హీబ్ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయాన మహమ్మద్ అలీ పఠాన్ కి సమాచారం అందించగా, వ్యాపారవేత నాథ్ బిల్ శ్రీ దీప బ్లడ్ బ్యాంక్లో రక్తాన్ని డోనేట్ చేశారు.మహమ్మద్ అలీ మాట్లాడుతూ.. "రక్తదానం ప్రతి ఒక్కరికీ అలవాటు కావాలి. ఎందుకంటే రక్తానికి కృత్రిమ ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం ప్రాణాలను కాపాడుతుంది, దాతకు కూడా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడగలదు. అందువల్ల రక్తదానం గొప్ప సామాజిక సేవ" అని పేర్కొన్నారు. షేక్ అతావుల్లా, "వైద్యరంగంలో పురోగతి ఉన్నప్పటికీ, రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేము. ఆసుపత్రుల డిమాండ్ను తీర్చడానికి స్వచ్ఛంద రక్తదానాలు చాలా అవసరం" అని తెలిపారు.అత్యవసర సమయంలో రక్తం అందించిన నా బిల్ కి ఆర్గనైజేషన్, సొసైటీ, పేషంట్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సులోచనమ్మ, పేషంట్ బంధువులు, ఆర్గనైజేషన్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు పట్టించుకోని పాలకమండలి, నిర్లక్ష్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం పై సీపీఎం ఆగ్రహం







**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 09** కర్నూలు నగరంలోని మూడవ వార్డు పరిధిలో గల బండి మెట్ట లో స్థానిక సమస్యలు పరిష్కరించడంలో పాలకులు ఘోరంగా వైఫల్యం చెందారని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్, షేక్ క్షావలి, రాజేంద్ర బాబు లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఎం ప్రజల వద్దకు సిపిఎం అనే కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పర్యటన చేశారు సిపిఎం పార్టీ నాయకులు వార్డు పర్యటన చేశారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అనేక రకాల సమస్యలు నాయకుల దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా కటిక వీధి 1 2 సందులలో సరిపడ త్రాగునీరు రావడంలేదని ,నీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని అక్కడక్కడ ప్రజలు తెలియజేశారు. సామూహికపురుషుల మరుగుదొడ్లు మహిళల కు వేరువేరు ఉన్నప్పటికీ ఉపయోగములో లేవని మచ్చుక మాత్రమే రెండో, మూడో బేసిన్ లు పనిలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల ట్యాంకుకు చిల్లులు పడడం వల్ల నీరు నిలువ ఉండకుండా కారిపోతా ఉన్నాయని , రిపేరుచేయాలి లేదా కొత్తగా ట్యాంక్ అమర్చాలని వారు డిమాండ్ చేశారు. డోర్లు విరిగిపోయినాయి అని బాత్రూంలో ఉండే కులాయిలు కూడా విరిగిపోవడంతో అక్కడ వాష్ రూమ్ లకు నీరు లేకపోవడం చాలా బాధాకరం అని వారు ఆవేదన చెందారు కనీసం ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నగర పాలక మండలి, కమిషనర్, కూటమి ప్రభుత్వం కలసి ఘోరంగా వైఫల్యం చెందారని వారు మండి పడ్డారు. మరుగుదొడ్లకు సంబంధించి అనేక మార్లు కమిషనర్, మేయర్ సచివాలయ సిబ్బందికి మరియు ఇతర అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మరుగుదొడ్ల వ్యవహారం వుందని వారు ఘాటుగా విమర్శించారు. బండి మెట్ట ప్రాంత వాసులకు ఇళ్ల స్థలాలు, ఇవ్వాలని ఐదు లక్షల నుంచి పది లక్షల దాకా రుణాలు ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేశారని నాయకులూ తెలియజేశారు బండి మెట్ట లో ఉన్న మూడు బోరింగ్ లు చెడిపోయి ఉన్నాయని పలుమార్లు అధికారులకు తెలిపినప్పటికీ ఏం మాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పాలకమండలి చాలా ఘోరంగా నిర్లక్ష్యం చేస్తా ఉన్నాయని వారు నిప్పులు చెరిగారు. తక్షణమే బండిమే ట్టలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పరిష్కారం చేయకపోతే ప్రజలను సమీకరించి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిపిఎం పార్టీ స్థానిక నాయకులు గౌస్ బాషా, షాషావలి ,ఎలీషా,షఫీ మదిలేటి వెంకటేశ్వర్లు నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు

# భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 125వ వర్ధంతి మరియు మాన్యశ్రీ కాన్షీరామ్ 19 వ వర్ధంతి

**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 09** భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 125 వ వర్ధంతి మరియు బహుజనుల ఆశాజ్యోతి మహిళల పక్షపాతి, అలుపెరుగని పోరాట యోధుడు మాన్యశ్రీ కాన్షీరామ్ 19 వ వర్ధంతి సందర్భంగా యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే భార్య సావిత్రిబాయి పూలే తో పాటు దళిత బాలికలకు,మహిళలకు విద్యను అందించడంలో ప్రధాన పాత్ర పోషించిన భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ సేవలు చిరస్మరణీయం అని ఆమె అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ మాట్లాడుతూ కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం నినాదంతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టి బహుజనుల గొంతుకైన పోరాట యోధులు మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. రాజ్యాధికారం కోసం కృషి చేసి దళిత మహిళను ముఖ్యమంత్రి ని చేసిన మహనీయులు బహుజనుల ఆశాజ్యోతి కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వదిలి వెళ్ళిన బాధ్యతలను కాన్షీరామ్ తన భుజాన వేసుకొని బహుజన రాజ్యాధికారం కోసం అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ రుచిని బహుజనులకు చూపించినది మాత్రం కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బహుజనులపై దాడులు,అత్యాచారాలు, వివక్షత పోవాలంటే మనం రాజ్యాధికారం చేపట్టాలని చెప్పిన బహుజన మేధావి మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాలెం రాధ, కటికె భాను, ఈరమ్మ , ఆకుతోట పద్మావతి ,ఖాసీంబి, రేవతి , షేకున్ బీ, కొమ్ము పెద్దక్క, ఖాజాబీ రంగమ్మ , లక్ష్మీ, కళావతి, అమీనా తదితరులు పాల్గొన్నారు.



# 23వ వార్డులో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి

**బద్వేల్ అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు వెంగమాంబనగర్ లో గురువారం సాయంత్రం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి చేతుల మీదుగా 20, లక్షల వ్యయంతో సుమారు 130 మీటర్ల సిసి రోడ్డుకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు, వెంగమాంబ నగర్ లో అనేక సంవత్సరాలగా సీసీ రోడ్డు లేక గుంతల రహదారిలో వాహనదారులు పాదాచారులు వృద్ధులు, చిన్నారులు వెళ్లాలంటేనే అనేక ఇబ్బందులకు గురవుతున్నారు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి తక్షణమే 20 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులను వారి చేతుల మీదుగా ప్రారంభించారు, సిసి రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్ సింగసాని శివయ్య గారికి సూచించారు సిసి రోడ్డు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రితేష్ రెడ్డికి మాజీ స్టేట్ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా (బిగ్ బాస్) ఎస్,ఎం భాష, జూటూరు నాగరాజతో పాటు పలువురు నాయకులు ఆహ్వానం పలికి శాలువా పూలమాలలతో వారిని సత్కరించారు ఒకసారిగా వెంగమాంబ నగర్ లో సీసీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో కాలనీవాసులు పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ నాయకులకు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం వార్డులో పలువురు ప్రజలు డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్లు కొన్ని సమస్యలను రితేష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు, ఈ కార్యక్రమంలో 23, వార్డు కౌన్సిలర్ షేక్ కరీముల్లా, టిడిపి మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్రెడ్డి, సింగసాని విజయ్ కుమార్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, రామమూర్తి నాయుడు, రసూల్, మనోజ్, కాట్రాజ్, రామ్మూర్తి నాయుడు, మౌలాలి,సిమెంట్ షరీఫ్, నాసర్ అహ్మద్, సురేష్, శివయ్య స్వామి, బిగ్ బాస్ బ్రదర్స్, బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి,తో పాటు పలువురు పాల్గొన్నారు.



## చిత్తూరులో టీడీపీ భారీ నిరసన ర్యాలీ:

**అంబేద్కర్ విగ్రహాన్ని అపవిత్రం చేసిన వైసీపీ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్!**

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అపవిత్రం చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆధ్వర్యంలో ఈరోజు (2025.10.9) దర్గా సర్కిల్ నుండి అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం వరకు భారీ నిరసన ర్యాలీ జరిగింది. జిల్లా టీడీపీ అధ్యక్షులు డా. సి ఆర్ రాజన్, జీడి నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా. వి ఎం థామస్ నాయకత్వంలో ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, దళిత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ర్యాలీలో పాల్గొన్న ముఖ్య నాయకులు: మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నగర కార్పొరేషన్ మేయర్ అముద, రాష్ట్ర పార్టీ ఎస్సీ సెల్ నాయకులు దశరథ వాసు, అశోకన్, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ నాయకులు తలారి రెడ్డప్ప, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రాజేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కార్జాల అరుణ, మహిళా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ప్రభు మరియు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. నాయకుల డిమాండ్లు: ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటీవల వెదురుకుప్పం మండలం దేవలంపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని అపవిత్రం చేయడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలు అభ్యంతరకరమని, అంబేద్కర్ ఆశయాలకు, రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వైసీపీ నాయకులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత సమాజ మనోభావాలను దెబ్బతీసిన నిందితులను, వారికి సహకరించిన వైసీపీ పెద్దలను కూడా పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని పట్టుబట్టారు. రాష్ట్రంలో దళితులకు, జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కరువైందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం వద్ద నాయకులు నిరసన తెలిపి, నిందితులను శిక్షించాలని, దళితులకు న్యాయం చేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు.



## 360 కోట్ల కల్తీ మద్యం వ్యాపారం, సిబిఐకి ఇవ్వాలి కేసు

**స్టేట్ పంచాయతీ రాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి**





**రాయచోటి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా (ప్రతాప్)** నకిలీ మద్యం యూనిట్ లో రోజుకు 1500 కేసులు ఉత్పత్తి,ఒక్కో కేస్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు 1000 రూపాయలు.ఒక్కో కేస్ అమ్మేది 4000.ఒక్క కేస్ మీద 3000 లాభం. అంటే ఒక్క యూనిట్ లో రోజుకు 40-50 లక్షలు లాభం.నెలకు 15 కోట్లు, గత ఎనిమిది నెలలుగా జరుగుతుంది ఈ వ్యవహారం అంటే ఒక్క యూనిట్ నుండే 120 కోట్లు లబ్ధి ఈ కల్తీ మద్యం గ్యాంగ్ కిఇంకా మూడు యూనిట్స్ ఉన్నాయని మీడియా వర్గాలు చెప్తున్నాయి, అంటే టోటల్ దాదాపు 360 కోట్ల స్కామ్ ఇది మాములు మనుషులు చేయగలిగే స్కామ్ కాదు, ప్రభుత్వం లో బలమైన వ్యక్తి ఎవరో అందదండలు ఉంటే తప్ప, ఈ జనార్ధన్ వెనుక ఎవరున్నారో తెలియాలి అంటే కేస్ సిబిఐ కి ఇవ్వాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి యూనిట్స్ చాలా చోట్ల ఉన్నాయని అంటున్నారు, అన్నింటి మీద విచారణ జరగాలి, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు కేసు సిబిఐకి ఇవ్వాలి. అని గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**- కుటుంబంలో అలుముకున్న విషాద ఛాయలు**

**- భార్య పిర్యాదు తో పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు పంచాయతీ లక్ష్మింపేట గ్రామ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. అప్పుల బాధ తాళలేక గ్రామానికి చెందిన ధర్మవరపు వెంకట రావు (44), బుధవారం నాడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే వెంకటరావు ఆర్థిక ఇబ్బందులు కారణంగా అప్పులు పాలు అయ్యాడు. అప్పులు తీర్చలేక అప్పులబభారం పెరగడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితికి చేరుకున్న వెంకట రావు ను కుటుంబ సభ్యులు శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. భార్య వరలక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్. ఐ సత్యన్నారాయణ కేసు నమోదు చేశారు. ఈయనకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత కొన్ని రోజులుగా తన కుమార్తె అనారోగ్యంతో బాధపడుతుండటం తో చికిత్స నిమిత్తం తీవ్రంగా అప్పుల పాలయ్యారని సమాచారం . ఈయన కుల వృత్తి వండ్రింగి. కుటుంబ పెద్ద మరణంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలముకున్నాయి.

## శ్రీమంతం వేడుకలలో రమేష్ కుమార్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి



**చిన్నమండెం అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా (ప్రతాప్)** చిన్నమండెం మండలం వండాడి గ్రామం కదిరి వాండ్ల పల్లెలో జరిగిన సర్పంచ్ ముసల్ రెడ్డి కుమారుడు యువజన నాయకుడు ధనుష్ రెడ్డి సతీమణి శ్రీమంతం వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దేవనాధ రెడ్డి,ఎంపిపి సుధా మాధురి, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి లు. ఈకార్యక్రమం లో వైఎస్ఆర్ సిపి నాయకులు భూషణ్ రెడ్డి,శేఖర్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## భార్య ను హత్య చేసిన భర్తకు కఠిన శిక్ష

**ఏడు సంవత్సరాలు ఖైదు - 1,70,000 రూపాయలు జరిమాన.**





**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 09 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం, నారాయణరెడ్డిపల్లి, కొండవాండ్లపల్లి గ్రామానికి చెందిన 21 ఏళ్ల తన కుమార్తెను పెళ్లి చేసుకొని అల్లుడే చంపాడని అమ్మాయి తండ్రి లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేటస్ లో 09.10.2021 వ తేదీన పిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్ఐ గారు కేసు నమోదు చేశారు. రాయచోటి డిఎస్పీ గారు దర్యాప్తు చేసి కోర్ట్ నందు ఫైల్ చేయగా కోర్ట్ వారు విచారణ జరిపి ఈ దినము తీర్పు వెల్లడించారు. ముద్దాయి పేరు:- రౌతు బాబు, వయస్సు 29 సంవత్సరాలు, తండ్రి రంగన్న, వడ్డెపల్లి దిన్నెపల్లి గ్రామం లక్కిరెడ్డిపల్లి మండలం. చనిపోయిన అమ్మాయి: - రౌతు సావిత్రి, వయస్సు 21 సంవత్సరాలు, భర్త : రౌతు బాబు, వృత్తి గృహిణి, వడ్డెపల్లి దిన్నెపల్లి గ్రామం, లక్కిరెడ్డిపల్లి మండలం.బాధితురాలు తండ్రి లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ జరిపారు. కేసు వివరాలు క్రైమ్ నం.: 129/2021200/2022 సెక్షన్స్:3043 4 శీట విచారణ తీర్పు కేసును శ్రీ జి.ఎస్. రమేష్ కుమార్ , 7 వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్ట్ న్యాయమూర్తి, కడప గారు విచారణ చేసి, ముద్దాయికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష - రూ. 1,70,000/- జరిమానా విధించారు.అప్పటి అధికారుల కృషి.. తనిఖీ ఛార్జ్ షీట్ : ఎస్ఐ. వి.వినోద్ కుమార్, సీఐ వై.యుగంధర్, డిఎస్పీ పి. శ్రీధర్ రాయచోటి, ప్రస్తుత అధికారులు కేసు పర్యవేక్షణ : రాయచోటి సబ్ డివిజినల్ ఆఫీసర్ యం. ఆర్.కృష్ణ మోహన్ గారు.. సీఐ. టీవీ. కొండారెడ్డి ఎస్ఐ, డి.రవీంద్రబాబు,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్: శ్రీమతి యం.యాస్మిన్ బేగం, ప్రస్తుతం పబ్లిక్ ప్రాసిక్యూటర్ : శ్రీ. శ్రీనివాసులు 7 వ ఏడిజె కోర్టు, కడప.. కోర్ట్ పోలీసు సిబ్బంది : పీసీ, కేఎల్. నరసయ్య , పిసి. వై.విశ్వనాథ్, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారి అభినందనలు కేసులో న్యాయం సాధించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, ప్రాసిక్యూషన్ బృందం, కోర్టు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. మహిళల రక్షణ కోసం కఠిన చర్యలు, వేగవంతమైన విచారణ, గుడ్ ట్రయల్ మానిటరింగ్ కొనసాగుతాయని తెలిపారు.

# అన్న క్యాంటీన్ ను సందర్శించిన జనసేన పార్టీ కమిటీ సభ్యులు మరియు నాయకులు





**ఆళ్లగడ్డ అక్టోబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను గురువారం రోజున జనసేన పార్టీ రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. క్యాంటీన్ సేవలను ఏర్పాటు చేసి నేటికీ ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా అన్న క్యాంటీన్ సందర్శించి ప్రజలకు అందిస్తున్న ఫలహార నాణ్యత, అక్కడ సేవలను పరిశీలించి, రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాబు హుస్సేన్ మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్, సేవలను ప్రారంభించి ఎందరో నిరుపేదలకు కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన టిఫిన్ , మరియు భోజనాలను మూడు పూటల అందించడం అలాగే ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని కొనియాడారు. భవిష్యత్తులో కూటమి ఆధ్వర్యంలో మరో కాంటీన్ ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రంగస్వామి, తిమ్మరాజు, దూదేకుల బాబు, సజ్జల నాగేంద్ర, హుస్సేన్ వలి, రత్నమయ్య, కోటి, నరసింహ , ఆచారి,అమిర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ఔషధాల తగ్గింపు పై అవగాహన ర్యాలీ




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 9** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు అర్బన్ పరిధిలో స్థానిక ఐయంఏ హాల్ నందు "సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" ఔషధాల తగ్గింపు, ఆరోగ్య జీవిత భీమా పై అవగాహన సమావేశం మరియు ర్యాలీ జరిగినది. ఈ ర్యాలీ ఐయంఏ హాల్ నుండి విజయకుమార్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. గీత మాట్లాడుతూ, ప్రజలకు తక్కువ జి ఎస్టీ తో లభించే ఆరోగ్య ఉత్పత్తులు, మందులు, పరికరాలు మరియు ఆరోగ్య జీవిత భీమా పై అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ జి ఎస్టీ 2.0 సంస్కరణల వల్ల దీర్ఘకాలిక వ్యాధులకు ఉపయోగించే వివిధ రకాల మందులు ,వ్యాధి నిర్ధారణ కిట్లు సంబంధిత పరికరాలు, దృష్టి సరి చేసే కళ్ల అద్దాలు 12 శాతం నుండి 5 శాతంకు తగ్గింపు, 36 రకాల ప్రాణ రక్షక క్యాన్సర్ అరుదైన వ్యాధుల మందులపై 12 శాతం నుండి 0 శాతం కు తగ్గింపు, జీవిత, ఆరోగ్య భీమా సేవలు18 శాతం నుండి 0 శాతం కు తగ్గింపు, పేదలకు మరింత అందుబాటులో వైద్య సేవలు వుంటాయి కావున ప్రజలు తక్కువ ధరల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రవిచంద్రా రెడ్డి, ఐ యం ఏ అధ్యక్షులు డా వినోద్ కుమార్, సెక్రటరీ డా వరుణ్ కుమార్ రెడ్డి, జి ఎస్టీ నోడల్ ఆఫీసర్ రాజ సింహ్మా రెడ్డి, హెల్త్ ఇన్సూరెన్సు మేనేజర్ శంకరయ్య, పట్టణ బి జె పి అధ్యక్షులు నరేంద్ర, భాస్కర్ రెడ్డి, వైద్యాధికారులు, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సూపర్వైజరీ సిబ్బంది, ఏ యన్ యం మరియు ఆశలు పాల్గొన్నారు.

# సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, నెల్లూరు వారి ఆధ్వర్యంలో మరియు శ్రీ కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల వారి సహకారంతో ఘనంగా నిర్వహించిన "స్వచ్ఛోత్సవ్" కార్యక్రమం.





**అక్టోబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నెల్లూరు కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం రోజున "స్వచ్ఛోత్సవ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో శ్రీకృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలసి పరిసరాలను శుభ్రం చేసి ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత శ్రీ కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్వచ్ఛత మీద అవగాహన కలిగించారు, ఈ అవగాహన సదస్సులో క్షేత్ర ప్రచార సహాయకులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ భారత ప్రభుత్వం, నెల్లూరు. పి హరికృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం దేశ పౌరులను పరిశుభ్రతా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించి, "పరిశుభ్రతే సేవ" అనే సందేశాన్ని వ్యాప్తి చేసి ప్రజలలో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచి అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యమే మహాభాగ్యం అనే విధంగా జీవించాలని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. తదుపరి స్వచ్ఛతా ప్రతిజ్ఞ లో అందరు పాల్గొని తాము స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని తెలియజేశారు. ?ఈ కార్యక్రమంలో ఏ మహేంద్ర రెడ్డి డి వై ఓ మేర యువ భారత్, శ్రీమతి సుధారాణి డీన్ శ్రీ కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 200 రూపాయల కోసమే రెండు హత్యలు



**అక్టోబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఇద్దరు నిందితుల్లో కే.మనోజ్ 19 ఏళ్లకే 12 కేసులు.లిమధిర సాయి 20 ఏళ్లకే మూడు కేసులు,ఇందులో వృద్ధురాలి పై అత్యాచారం కేసు నేరస్తులు కాదు వారు నరరూప రాక్షసులు.. మనుషులు కాదు వారు మానవ మృగాలు నెల్లూరు సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం జరిగిన రెండు హత్యలు దర్యాప్తులో విస్తుపోయే నిజాలు డబల్ మర్డర్ కేసులో నిందితులు ఇద్దరూ కరుడుగట్టిన నేరస్తులు,వేటాడే మానవ మృగాలు అసలు ఇలాంటి ఈ సమాజం లో ఎంత ప్రమాదకర పరిస్థితులలో ఉన్నాము. ఈ డబుల్ మర్డర్ జరిగిన విధానం చూస్తే అర్ధం అవుతుంది మృతుడు శివని 500 అడిగారు,లేదు అనడం తో 200 అయినా ఇవ్వాలని బెదిరించారు. లేదు అనడం తో కర్రలు,కత్తులు,రాళ్లతో కొట్టి కొట్టి తరిమారు,తప్పించుకుందామని పరిగెత్తినా వదలలేదు,ఈ లోపు మరో మృతుడు పోలయ్య అటు వెళుతూ ఇదేంటని నేరస్తులను ప్రశ్నించాడు అంతే పోలయ్య ను డబ్బులు అడిగారు లేదని చెప్పడం తో పోలయ్య ను కూడా శివ మాదిరే కత్తులతో పొడిచి,రాళ్లతో తల పగల గొట్టి ఊపిరి వుండగానే సుమారు 100 నుండి 200 మీటర్లు రోడ్డు పై ఈడ్చుకొని వచ్చి జాఫర్ కాలువ లో పడేసారులి గంటల్లో నే నేరస్తులను పట్టుకున్న పోలీసులు మద్యం మత్తులో ఉన్న ఇద్దరు కసాయిలు దారిన వెళ్లే వారిని అటకాయించారు. రూ.500 ఇవ్వాలని కోరారు. లేవని చెబితే రూ.200 అయినా ఇవ్వాలని పట్టుబట్టారు. అవీ లేవనడంతో ఆగ్రహంతో రెచ్చిపోయారు. ఆ కిరాతకుల దెబ్బకు చెల్లాచెదురుగా పరుగులు తీయగా ఒకరిని దొరకపుచ్చుకుని ఘోరంగా హత్య చేశారు. ఆ దారుణాన్ని చూసిన మరో వ్యక్తి ప్రాణాలనూ గాలిలో కలిపేశారు. శవాలు కూడా కనిపించకుండా కాలువలో పడేసి పరారయ్యారు. నెల్లూరు నగరంలో సినీ ఫక్కీలో జరిగిన ఈ దారుణ ఉదంతంలోని నిందితులను పోలీసులు గంటల వ్యవధిలోనే పట్టుకున్నారు. అలా వెలుగులోకి... నగరంలోని తిక్కన పార్కు వద్ద జాఫర్ సాహెబ్ కాలువలో రెండు మృతదేహాలను స్థానికులు మంగళవారం గుర్తించారు. ఆ సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాలను వెలికి తీయించి దర్యాప్తు చేపట్టారు. కత్తులు, బండరాళ్లతో హత్య చేసి కాలువలో పడేసినట్లు నిర్ధారణకు వచ్చారు. హతుల్లో ఒకరు స్థానికంగా గుడారంలో ఉండే పోలయ్యగా, మరొకరు కడపకు చెందిన శివగా గుర్తించారు. అటకాయించి మరీ.. శివ కొంత కాలంగా నెల్లూరులో ఉంటూ క్యాటరింగ్ పనులకు వెళు తున్నారు. ఇతడికి మద్యం వ్యసనం ఉంది. తాగి పెన్నానదిలో నిద్రపోతుంటారు. సోమవారం రాత్రి శివతో పాటు నలుగురు స్నేహితులు పెన్నా వారధి వద్దకు వెళుతుండగాఅక్కడే ఉన్న పాత నేరస్థులు సాయి శంకర్, మనోజ్ అడ్డుకున్నారు. డబ్బులు ఇవ్వాలని, లేదంటే చంపేస్తామని బెదిరించారు. ఆ క్రమంలో వారి మధ్య గొడవ జరిగింది. స్నేహితులు నలుగురు పరారవగా-శివపై పాత నేరస్థులు దాడికి పాల్పడ్డారు. ఆగ్రహంతో కత్తులు, రాళ్లతో విచక్షణా రహితంగా కొట్టారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న పోలయ్య చూసి ప్రశ్నించగా నగదు ఇవ్వాలని అతడిని కూడా బెదిరించారు. లేవని చెప్పడంతో అతడిపైనా దాడికి తెగబడ్డారు. కొన ఊపిరితో ఉండగానే... కొన ఊపిరితో ఉండగానే శివ, పోలయ్యను జాఫర్ సాహెబ్ కాలువలో పడేశారు. అనంతరం అక్కడి నుంచి నిందితులు పరారయ్యారు. మనోజ్ పై ముత్తుకూరు పిఎస్ లో వృద్ధురాలిపై అత్యాచారయత్నం కేసు ఉంది. శివతో పాటు వెళ్లిన నలుగురిని పోలీసులు గుర్తించారు. వారి ద్వారా హత్యకు పాల్పడిన నిందితులను కనుగొన్నారు. నిందితుల్లో మనోజ్ పై ముత్తుకూరు పోలీసు స్టేషన్లో 12 కేసులు ఉండగా సాయిశంకర్ పై సంతపేట, చిన్నబజారు, వేదాయపాళెం పోలీసు స్టేషన్లలో మూడు కేసులు ఉండటం గమనార్హం.

## ఏలూరు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి పోలవరం ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో జీఎస్టీ ధరల తగ్గింపు పై అవగాహన




**ప్రజా జ్యోతి:** కార్యక్రమాన్ని గురువారం ఆసుపత్రి కరస్పాండెంట్, పి. రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐటీడీఏ పీవో శ్రీరాములు నాయక్ పాల్గొన్నారు. తొలిత ఆయన ప్రభుత్వ ఆసుపత్రి వార్డుల్లో వైద్యం అందుకుంటున్నా, రోగులను పరామర్శించి, వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ధరలపై పన్ను భారం తగ్గించడంతో, సామాన్య మానవులకు అందుబాటు ధరలలోనే, వ్యవసాయ పనిముట్లు, నిత్యవసర వస్తువుల, ఇలా అనేక వస్తు ధరలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరూ జీఎస్టీ ధరలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో, కళ్లడాక్టర్, స్త్రీల ప్రసూతి డాక్టర్,ల నియమించాలని ప్రజలు ప్రశ్నించగా, ప్రభుత్వం దృష్టికి, సమస్య ను, తీసుకెళ్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మెడికల్ షాప్స్ యూనియన్ ప్రెసిడెంట్, మండవల్లి సుబ్బారావు, సింహాద్రి, ప్రసాద్, లక్ష్మణరావు,అప్పారావు, గుప్తా, ఇంచార్జ్ ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాస్ బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి వై కొండలరావు, వైద్యులు వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.


## తేది 10.10.2025 నెల్లూరు జిల్లాలో పర్యటించ నున్న రాష్ట్ర ముఖ్యమంత్రి



**అక్టోబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రేపు నెల్లూరు జిల్లా పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి, ఏర్పాట్లను పర్యవేక్షించిన నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా వారి పర్యటన ను విజయవంతం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. వెంకటాచలం మండలం లోని ఈదగాలి గ్రామంలోని విస్వసముద్ర బయో ఇధనాల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రానున్న దృష్ట్యా, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లా ఎస్పీ అనితా వేజెండ్ల తో కలసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈదురు బిట్ 2 గ్రామం లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడి నుండి నంద గోకులం లైఫ్ స్కూల్, గోశాల, విస్వసముద్ర బయో ఇధనాల్ ప్లాంట్ ప్రాంతాలను పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయవలసిందిగా పోలీస్ అధికారులకు సూచించారు. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా, భాధ్యత తో నిర్వహించాలని సూచించారు. ఇదే సమయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ కార్యక్రమం ఏర్పాట్లు దగ్గరుండి పరిశీలించారు.

## నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు

పెసరాయి చాంద్ బాషా



**శిరివెళ్ల అక్టోబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ళ మండల కేంద్రంలో దేగలపేట ఒకటో వార్డులో ఐదవ నెంబర్ రేషన్ షాపు డీలర్ షేక్ జాని బాబు, సచివాలయం కార్యదర్శి ఉద్యోగి(మహిళా పోలీస్) ఎస్ షాహీన్ బి తో కలిసి జనసేన పార్టీ సీనియర్ నాయకులు పెసరాయి చాంద్ బాషా ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కొత్త పథకాలను తీసుకొచ్చి అమలు చేస్తున్నామని తెలిపారు. మెగా డీఎస్సీ, "దీపం" పథకం, "తల్లికి వందనం", "స్త్రీ శక్తి", "అన్నదాత సుఖీభవ" వంటి పథకాల ద్వారా మహిళలు, రైతులు, పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులలో సీఎం మంత్రి లాంటి నాయకుల ఫోటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్రతో కార్డులు పంపిణీ చేయడం హర్షణీయం అని అన్నారు. ఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల దాకా చేరుతాయని పేర్కొన్నారు."ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## చాగలమర్రి టీడీపీ పార్టీ టౌన్ కార్యదర్శిగా యం.ఎస్ అబ్దుల్ రజాక్ నియామకం......



**చాగలమర్రి , అక్టోబర్ 09(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో ఆళ్ళగడ్డ నియోజకవర్గ యం.ఎల్. ఎ భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు యం .ఎస్ అబ్దుల్ రజాక్ ను టౌన్ కార్యదర్శిగా నియమించినందుకు టీడీపీ పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ టీడీపీ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరేలా కీలక పదవులు ఇచ్చి బాధ్యతలు ఇస్తారని తెలిపారు.టీడీపీ పార్టీని మరింత బలోపేతం చేసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.టీడీపీ పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి , భూమా భార్గవ్ రామ్, చాగలమర్రి పట్టణం రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా లకు యం ఎస్ అబ్దుల్ రజాక్ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , పార్టీ అభిమానులు , పార్టీ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# పగటి పూట ఇళ్ల దొంగతనాలపై సీసీఎస్ విజయం

౧ నిందితుడి అరెస్ట్, 8 లక్షల సొత్తు రికవరీ

**బాపట్ల అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రెండు తెలుగు రాష్ట్రాలలో పగటిపూట ఇళ్ల దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.8 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నగదు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సీసీఎస్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్ పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ పి. ప్రేమయ్య నేతృత్వంలో ప్రత్యేక బృందం ముద్దాయిని గురువారం అద్దంకి మెదరమెట్ల బైపాస్ వద్ద అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సిసిఎస్ డిఎస్పి మాట్లాడుతూ కోడిరెక్క విజయ్ కుమార్ (32), యద్దపాడు గ్రామం, పల్నాడు జిల్లా.కి చెందిన ఇతడు తాపీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. గత ఐదు సంవత్సరాలుగా పగటి పూట తాళాలు వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతూ వస్తున్నాడు.నిందితుడు గతంలో తెలంగాణ రాష్ట్రంలోని చౌటుప్పల్, చిలకలగూడా తదితర ప్రాంతాలలో ఆరు కేసుల్లో, ఆంధ్రప్రదేశ్‌లో మరో రెండు కేసుల్లో రిమాండ్‌కి వెళ్లాడు. బెయిల్‌పై బయటకు వచ్చిన అనంతరం మళ్లీ దొంగతనాలకు పాల్పడుతూ, ఈ ఏడాది బాపట్ల జిల్లాలోని అద్దంకి, సంతమాగులూరు, మార్టూరు పోలీస్ స్టేషన్ల పరిధుల్లో ఆరు చోట్ల చోరీలు చేశాడు.రికవరీ చేసిన సొత్తు. బంగారు



ఆభరణాలు రూ. 5.70 లక్షలు.వెండి ఆభరణాలు రూ. 30,000.నగదు రూ. 1.15 లక్షలు. మోటార్ సైకిల్ రూ. 70,000.మొత్తం విలువ: సుమారు రూ. 8 లక్షలు. కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన డిఎస్పీ పి. జగదీష్ నాయక్, సిఐ పి. ప్రేమయ్య, ఎస్ఐ బి. రాంబాబు, పీసీలు ఎస్. కోటేశ్వర రెడ్డి, కె. చిరంజీవి, డి.వై. దాసు, పి. కృష్ణ లను జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో సీసీఎస్ డిఎస్పీతో పాటు అద్దంకి సిఐ ఏ. సుబ్బరాజు, సీసీఎస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమం

**బద్వేల్ అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్)** వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు బద్వేల్ మున్సిపాలిటీ బద్వేల్ మండలం పరిధిలోని అన్ని విలేజి హెల్త్ క్లినిక్స్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేట్ హాస్పిటల్ నందు భారత ప్రభుత్వము మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అనే కార్యక్రమం పై సమావేశాలు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమలో ప్రైవేట్ ఆస్పత్రులు డాక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి, దివ్య తేజ, పద్మావతి, వెంకట సుమన్ మొదలగువారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్.శ్రీనివాసులు డాక్టర్ శరత్చంద్ర,డాక్టర్ సౌమ్య మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ మరియు ఆరోగ్య సిబ్బంది విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ హెల్త్ ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు ఎస్ శ్రీరాములయ్య పాల్గొని, కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేయింగ్ అనే కార్యక్రమంలో ఆరోగ్య భద్రతపై మరియు హోమియో మందులు మరియు ఆయుష్ మందులు ఆరోగ్య ఇన్సూరెన్స్ జీవిత భీమాపైన ఆస్పత్రుల యొక్క ఆపరేషన్ పరికరాల పైన




షుగరు,బిపి పరికరాల పైన, ఔషధలపైన జిఎస్టి 15% ఉన్నది 5% కు తగ్గించడమైనదని అదేవిధంగా క్యాన్సర్కు సంబంధించిన మందులు పైన జీరో జిఎస్టి చేయడమైనదని కావున ప్రజలు ఈ యొక్క మంచి అవకాశం ఉపయోగించుకొని, మందులపైన డబ్బులు సేవ్ చేసుకొని, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# కలెక్టరేట్‌లో అంతర్గత రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలి

౧ కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్

నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్అండ్‌బీ అధికారులకు ఆదేశాలు

**బాపట్ల అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల కలెక్టరేట్ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్. జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపిఎస్. గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కలెక్టరేట్‌లో ప్రతిపాదిత అంతర్గత రహదారులు, ఏటీఎం గది ప్రాంతం, పోలీస్ కవాతు మైదానం లను సందర్శించి, జరుగుతున్న పనుల ప్రగతిని సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ పరిధిలో అంతర్గత రహదారుల నిర్మాణ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలి. జిల్లా మినరల్ ఫండ్ ద్వారా రూ.47.9 లక్షల నిధులు కేటాయించబడ్డాయి. ఆ నిధులను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు, ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు చేపట్టాలి, అని ఆదేశించారు.రహదారుల వెంట విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాల్వలు, ప్రహరీ గోడలు, భవన మరమ్మత్తు పనులు జరుగుతున్నప్పుడు రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలని తెలిపారు. కలెక్టరేట్‌కు వచ్చే



వాహనాలు, పౌరులు, ఉద్యోగులకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాల రూపకల్పన చేయాలని ఆయన ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యతే అభివృద్ధికి బలమైన పునాది. ప్రతి పనిలో పారదర్శకత ఉండాలి, అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్శనలో ఆర్అండ్‌బీ డిఈ అరుణకుమారి, మైన్స్ శాఖ అధికారులు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు కచ్చితంగా చేయించుకోవాలి

: జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు.

ఈ పంట నమోదుకు అక్టోబర్ 25 ఆఖరు తేదీ : జిల్లా వ్యవసాయ అధికారి జడ్ వెంకటేశ్వరరావు.

యలమంచిలి 5510 ఎకరాలకు గాను 5387 ఎకరాలు ఈ పంట నమోదు.

**యలమంచిలి ప్రజాజ్యోతి ప్రతినిధి :** వరి పంట సాగు చేసే రైతులందరూ ఈ పంట నమోదు కచ్చితంగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు తెలిపారు.గురువారం పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఇలపకుర్రు గ్రామంలో ఈ పంట సూపర్ చెక్ రికార్డులను సామాజిక తనిఖీ నిమిత్తం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా రైతులతో ఆయన ముఖాముఖిగా మాట్లాడి ఈ పంట నమోదు అనేది కచ్చితంగా పంట సాగు ఎవరు చేస్తారో ఆరైతే చేయించుకోవాలని దాని ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే ఇన్పుట్ సబ్సిడీ, కౌలు రైతులకు ఇచ్చే అన్నదాత సుఖీభవ, మొదలైనటువంటి వ్యవసాయ ఉపకరణాలను,పొలం సాగు చేసే రైతులు అందరూ ఈ పంట ద్వారా లబ్ధి పొందేలా నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.అలాగే పంట సాగు విషయంలో కౌలు దారులు లబ్ధి పొందేలా సొంత రైతులకు ఈ పంట విషయంలో వాళ్లకి ఉన్నటువంటి అపోహలను నివృత్తి చేసి సాగుదారునికి ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి అన్ని సబ్సిడీలను పొందేలా చూడవలసినదిగా గ్రామ రెవెన్యూ అధికారి,మండల వ్యవసాయ అధికారికి సూచించారు. జిల్లా మొత్తంగా సుమారుగా 211975 ఎకరాలు వరి సాగు చేస్తున్నారని అందులో 20 85 29 ఎకరాలు ఈ పంట నమోదు చేయడం ఇప్పటివరకు జరిగిందని పేర్కొన్నారు.యలమంచిలి మండలంలో మొత్తం 5510 ఎకరాలకు గాను 5387 ఎకరాలు ఈ పంటలో నమోదు అయ్యాయని తెలిపారు. మిగిలిన వ్యవసాయ,ఉద్యాన పంటలు



సాగు చేసే రైతులు అక్టోబర్ 25 లోపు పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ పంట నమోదుకు చివరి తేదీ అక్టోబర్ 25 మాత్రమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని డి.బాలత్రిపుర సుందరి, గ్రామ రెవెన్యూ అధికారి టి.శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## సి.వి.ఎస్.సి., ప్రొద్దుటూరు ఎన్ఎస్ఎస్ యూనిట్ సేవా కార్యక్రమం



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 9** సి.వి.ఎస్.సి., ప్రొద్దుటూరు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాస్ వికాస్ రిహాబిలిటేషన్ అండ్ కేర్ సెంటర్ (మానసిక వికలాంగ పిల్లల సంరక్షణ కేంద్రం)లో హృదయపూర్వక సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పిల్లలతో సరదా ఆటలు నిర్వహించి, రాయడానికి అవసరమైన కిట్లు మరియు స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం చిన్నారుల్లో ఆనందం, ఆశ, ప్రేరణను నింపింది.డా. డి. ఇందిర గారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, వాలంటీర్లతో కలిసి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పిల్లలకు ఆత్మవిశ్వాసం, ఆనందం కలిగించారు. ఆమె మాట్లాడుతూ, “మన సేవా కార్యక్రమాలు కేవలం సహాయం మాత్రమే కాక, ప్రేమ, సహానుభూతి, మరియు మానవత్వానికి ప్రతీకగా ఉండాలి. ప్రతి విద్యార్థి తనలో ఉన్న సామాజిక బాధ్యతను గుర్తించి, సమాజానికి మేలు చేసే దిశగా ముందుకు సాగాలి” అని తెలిపారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్న భోజనం (మిడ్ డే మీల్) ను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వండించి, పిల్లలకు వడ్డించారు. ఈ సేవా కార్యక్రమం ఎన్ఎస్ఎస్ యొక్క అసలు ఆత్మ ౧ నాట్ మీ బట్ యు ౧ ను ప్రతిబింబించింది. ప్రతి చిరునవ్వు, ప్రతి సేవా చర్య మన సమాజాన్ని మరింత దయగలదిగా, కరుణామయంగా మార్చుతుందని ఈ కార్యక్రమం మరోసారి గుర్తు చేసింది.

## ఇండస్ట్రియల్ హబ్‌గా కరేడు

**అక్టోబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** పోర్టు ఆధారిత పరిశ్రమలతో ఉపాధి, ఉద్యోగావకాశాలు వేగవంతంగా భూసేకరణ 515 ఎకరాలకు అవార్డు పాస్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో కరేడు గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయని, ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మొత్తం 4800 ఎకరాల భూసేకరణ అవసరం కాగా ఇప్పటివరకు 515 ఎకరాలకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత వేగంగా భూసేకరణ కొనసాగిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. భూసేకరణకు ప్రభుత్వానికి సహకరిస్తూ మన ప్రాంతాల అభివృద్ధికి ముందుకొస్తున్న రైతులకు కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా వేలాది ఉపాధి, ఉద్యోగాలు స్థానిక యువతకు లభించనున్నాయి. పరోక్షంగా అనేక ఉపాధి అవకాశాలు వ్యాపారాలు, రవాణా, సేవా రంగాల్లో ఏర్పడతాయి. ఇది కేవలం కరేడుకు మాత్రమే కాకుండా, మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలం కలిగించనుంది. భూములు కోల్పోయిన వారికి భరోసా పరిశ్రమల కోసం తమ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తోంది. సంతృప్తికరమైన నష్టపరిహారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలతో భూములు ఇచ్చిన కుటుంబాలకు తగిన భద్రతతో పాటు భరోసా కల్పిస్తోంది. గతంలో 397 ఎకరాలకు అవార్డు పాస్ చేయగా, తాజాగా మరో 118 ఎకరాల భూములకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు చెప్పారు. మొత్తం 515 ఎకరాలకు అవార్డు ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. మన గ్రామాల సమగ్ర అభివృద్ధి ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త నాంది పలుకనుంది. రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌళిక వసతులు మరింత మెరుగుపడతాయి. దీనితోపాటు చిన్న చిన్న వ్యాపారాలు, స్టార్టప్ కంపెనీలు కూడా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లభించడం ద్వారా వారు పరిశ్రమల్లో ఎక్కువగా ఉద్యోగాలు పొందుటకు అవకాశాలు కలవు. కరేడు గ్రామంలో ప్రారంభమైన ఈ భూసేకరణ భవిష్యత్తు తరాల కోసం ఒక అభివృద్ధి పథం. పరిశ్రమల రాకతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు జీవనోపాదికి స్థిరపడతాయి. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి కృషిచేస్తోందని కలెక్టర్ అన్నారు.

## అత్యవసర సమయంలో స్పందించి రక్త సాయం చేసిన ఓ నెగిటివ్ రక్తదాత బంగ్లా షేక్ అంబర్



**గుంతకల్లు అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణానికి చెందిన షేక్ షఫీ ఉల్లా అనే వ్యక్తి గుండె ఆపరేషన్ చేయించుకొని రక్తహీనతతో బాధపడుతూ గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ కావడం జరిగింది.ఆయనకు అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరం కాగా పట్టణంలోని మిల్లు కాలనీకి చెందిన బంగ్లా షేక్ అంబర్ అనే వ్యక్తి సకాలంలో స్పందించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్.హరి ప్రసాద్ యాదవ్,గుంతకల్లు ఎంపీడీవో నాగభూషణం, సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్,గవర్నమెంట్ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి, అధ్యాపకులు దేవేంద్ర సంఘ సేవకులు ప్రదీప్ రాము, రంజిత్,హనుమంతు,ల్యాబ్ టెక్నీషియన్ సత్య తదితరులు రక్త దాతను అభినందించారు.

## శవాలపై రాజకీయాలు చేయడం వైసిపి పార్టీ పుట్టుకతో ఉంది:

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

మీడియా సమావేశంలో మాట్లాడుతూ గుంతకల్లు పట్టణం బళ్లారి రోడ్డు హనుమాన్ సర్కిల్ నందు వ్యక్తి మృతిచెందిన అంశంపై స్పందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** ఒక వ్యక్తి పూర్తిగా మద్యపానానికి బానిస అయ్యి,రాత్రి పగలు తేడా లేకుండా విచిత్రమైన తాగుడు కు బానిసన్న వ్యక్తి పట్టణంలో ని ఒక షాప్ ముందర చనిపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాలు చేయడం తగదు అని అన్నారు.ఆ వ్యక్తి సమయానికి భోజనం చేయక ఆరోగ్యం పై దృష్టి పెట్టక చనిపోవడం జరిగింది.శవాలు కనబడితే చాలు రాజకీయాలు మొదలుపెడతారు వైసిపి నాయకులు.వైసిపి నాయకులు కల్తీ మద్యం అమ్మి ఎవరు జైలు జీవితాలు అనుభవిస్తున్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.ఎవరి పాలనలో కల్తీ మద్యం అమ్మారో,ఎవరి పాలనలో మంచి మద్యం అందుతుందో ప్రజలు గమనిస్తున్నారు అని ఎమ్మెల్యే అన్నారు.

## 104సంచార చికిత్స వాహనం పరిశీలన.




**రుద్రవరం అక్టోబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండల కేంద్రం రుద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య సేవలు అందిస్తున్న 104 సంచార చికిత్స వాహనాన్ని నంద్యాల డివిజన్ 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన 104 సంచార చికిత్స వాహనంలో ఉన్న పరికరాలు, మందులు, వాహనం కండిషన్, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై ఆయన పరిశీలించారు. నంద్యాల డివిజన్లో 12 సంచార చికిత్స 104 వాహనాలు ఉన్నాయని వీటి ద్వారా ఆయా గ్రామ సచివాలయంలో వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఆయన వెంట104 సంచార చికిత్స డి ఈ ఓ బైరం ప్రశాంత్, పైలెట్ మహేష్ ఉన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి

-నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 9** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు వీలుగా ఇప్పటినుండే తగిన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా ట్రబుల్ మాంగర్లపై, ఎన్నికల నేరాలకు పాల్పడినవారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా భద్రత కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఈవ్ టీజింగ్, మహిళలు, చిన్నారులపై నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కుపాదం మోపాలన్నారు. జిల్లాలో నేరాల నిరోధానికి అన్ని సబ్-డివిజన్ లలో క్రైం పార్టీలను ఏర్పాటు చేయాలని డి.ఎస్.పి లకు సూచించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిపై ఎం.వి యాక్ట్ మేరకు కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా రోడ్లపై అడ్డంగా వాహనాలు నిలిపి ఉంచితే సీజ్ చేసి స్టేషన్ కు తరలించాలని, జరిమానా విధించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపై, బాలికలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులోగా, చట్ట పరిధిలో పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆలయాలు, మసీదులు, చర్చిలలో ఏ.పి పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ యాక్ట్ మేరకు సిసిటివి కెమెరాలు అమర్చుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత కమిటీ సభ్యులతో మాట్లాడి త్వరితగతిన అమర్చుకునేలా చూడాలన్నారు. దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా దుకాణాలు, గోడౌన్ లలో తనిఖీ లు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసినా, విక్రయించినా వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ప్రొద్దుటూరు రూరల్ పరిధిలో మర్డర్ కేసును త్వరితగతిన ఛేదించిన డి.ఎస్పి భావన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ ఎం.నాగభూషణ్, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందచేశారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ప్రొద్దుటూరు డిఎస్పీ భావన, రూరల్ సి.ఐ ఎం.నాగభూషణ్, ఎస్.ఐ లు బి.అరుణ్ రెడ్డి, కె.సి రాజు, సిబ్బంది కె.దేవదాసు, సి.శ్రీనివాసులు, జె. సునీల్, కె.లక్ష్మి ప్రసాద్, ఎం.చంద్రా నాయక్, కె.రఘురామి రెడ్డి, బి. రాజేష్, టి.వి రమణ, ఎం.మదన్ మోహన్ రెడ్డి, కె.వినోద్ కుమార్, కె.సుధాకర్ రెడ్డి, వై. రామసుబ్బయ్య వున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన, పులివెందుల డి.ఎస్.పి బి.మురళి నాయక్, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, జమ్మలమడుగు డి.ఎస్.పి వెంకటేశ్వర రావు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఈ.బాలస్వామి రెడ్డి, డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, జిల్లాలోని సి.ఐ లు, ఎస్.ఐ లు, ప్రత్యేక విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవంలో పాల్గొన్న శిరివెళ్ల మండల హిందువులు




**శిరివెళ్ల అక్టోబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** దేశంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి హిందూ ధర్మ ప్రచారాన్ని చేపట్టాలని దీనికి అనుగుణంగా హిందూ ధర్మం కోసం, దేశం కోసం పనిచేసే హిందువులను కలపడం కోసం శతాబ్ది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మహానంది లో జరిగే ఉత్సవ కార్యక్రమంలో ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన కమతం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సమాజంలో దేశభక్తి భావనలు నిర్మాణం చేస్తూ రాష్ట్ర స్వయం సేవక సంఘ ఈ విజయదశమి కి శతాబ్దలో అడుగుపెట్టిన నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేస్తూ శతాబ్ది కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దేశ భవిష్యత్తు కోసం హిందువులంతా ఐక్యంగా ఉండి సమాజంలో దేశభక్తి భావనకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమ పూజ నియ డాక్టర్ కేశవరావు బలి రామ్ హెడ్గే వారు రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని 1925లో విజయదశమి పర్వదినాన స్థాపించారు. సమరసతతో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమై సంఘం ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. యువత ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాయకంగా పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైవి రామయ్య, కంబయ్య,రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, నిరంజన్, ప్రసాద్ తదితర ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాణాసంచా దుకాణాలకు వేరే ప్రదేశానికి మార్చాలి



**తాళ్లపూడి, అక్టోబర్9, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం లో ప్రతి సంవత్సరం దీపావళి బాణా సంచా అమ్మకాలు అయ్యప్ప స్వామి గుడి పక్కన నిర్వహిస్తూ ఉంటారు. ప్రస్తుతం క్రాకర్స్ తయారీ కేంద్రాల వద్ద గాని క్రాకర్స్ అమ్మే ప్రదేశాలలో ఈ మధ్యకాలంలో ప్రమాదాలు తరచూ జరగడం ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తాళ్లపూడిలో నిర్వహిస్తున్న బాణాసంచా అమ్మకాలను ఊరికి దూరంగా నిర్వహిస్తే బాగుంటుందని పలువురి అభిప్రాయం ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఒకపక్క దుకాణాలకు అతి సమీపంగా గృహ నివాసాలు మరోపక్క కళ్యాణ మండపం, ఆలయాలు ఉండడంతో భక్తులు తాకిడి పెరిగిన కారణంగా ఏదైనా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆ కారణంచేత క్రాకర్స్ అమ్మకాలు ఊరికి కొద్ది దూరంలో జరిపితే అందరికీ మంచిదని ప్రజలు మరియు భక్తుల అభిప్రాయం. ఏది ఏమైనా నష్టం జరగక ముందే అధికారులు స్థల పరిశీలన చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా నివాస స్థలాలకు దూరంగా (క్రాకర్స్) బాణాసంచా అమ్మేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# లబ్ధిదారులకు ఎల్.ఓ.సీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత


**జి.కొండూరు:(సెప్టెంబర్ 08,ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కింద 7 గురు లబ్ధిదారులకు రూ.11.95 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ లను ఎల్.ఓ.సి లను గురువారం అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలు, మధ్య తరగతి కుటుంబాలు, బలహీన వర్గాలకు వైద్య సహాయం అవసరమైన వారికి ఆర్థికసహాయం అందించ బడుతోందన్నారు. అలాగే మైలవరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మొండితోక స్వామికి రూ.1 లక్ష, పలివెల శ్రీనివాసరావుకు రూ.1.20 లక్షలు, మసిముక్కు వెంకట సత్యనారాయణకు రూ.1.75 లక్షలు, జానలపాటి వెంకాయమ్మకు రూ.2 లక్షలు, షేక్ వలియా బీకి రూ.1.75 లక్షలు, బట్టు సునీతకుమారికి రూ.2.25 లక్షలు, శాఖమూరి వెంకటరత్నంకు రూ.2 లక్షలు ఎల్.ఓ.సిలు మంజూర య్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దార్శనికులు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ నుంచి వేగంగా ఆర్థిక సాయం మంజూరు అవుతోందన్నారు.అలాగే ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. లబ్ధిదారుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో సత్తా చాటి ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ పీకాక్ అవార్డును సొంతం చేసుకున్న శ్రీమతి నారా భువనేశ్వరమ్మ


**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు**



**రాయచోటి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** వ్యాపార రంగంలో సత్తా చాటి ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ పికాక్ అవార్డును సొంతం చేసుకున్న శ్రీమతి నారా భువనేశ్వరమ్మ గారికి గాజుల ఖాదర్ బాషా శిరస్సు వంచి పాదాభివందనం చేస్తూ హృదయపూర్వక ధన్యవాదములు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ పన్నులను అన్నార్తులను ఆదరించడమే కాకుండా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో నిజం గెలవాలి అంటూ గళమెత్తి పార్టీ కుటుంబ సభ్యులకు అందరికీ ధైర్యాన్ని నింపి భువనేశ్వర మ్మ గారు ముందుకెళ్లారని తెలిపారు ఆంధ్ర రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో నీళ్లు లేనిచోట ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నేటి సౌకర్యాన్ని కల్పిస్తూ మరియు ఎన్టీఆర్ హెల్త్ క్లినిక్ ద్వారా అనారోగ్యంగా ఉన్నవారికి ఎంతోమందికి ఉచిత సేవలు అందిస్తూ రాష్ట్ర ప్రజలు నా ప్రాణముతో సమానమని అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సతీమణి శ్రీమతి భువనేశ్వర మ్మ గారికి అవార్డు రావడం పట్ల హర్షం తెలియపరిచారు కుప్పంలో మూడు నెలలకు ఒకసారి పర్యటిస్తూ ప్రజల కష్టాలు తెలుసుకొని వారి సమస్యలను కూడా పరిష్కరిస్తూ కుప్పం ప్రజల గుండెల్లో దేవతగా భువనేశ్వర మ్మగారు నిలిచారని తెలిపారు.

# సాదాసీదాగా సర్వసభ సమావేశం...

**సీతారామపురం (అక్టోబర్ 9) ప్రజా జ్యోతి న్యూస్** మండల కేంద్రంలో ఎంపీపీ చితంరెడ్డి పద్మావతి అధ్యక్షతన గురువారం నిర్వహించిన సర్వసభ సమావేశం ఎన్నడూ లేని విధంగా సాదాసీదాగా జరిగింది. ఆయా శాఖల అధికారులు తమ అభివృద్ధి పనుల నివేదికను సభలో చదివి వినిపించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలో త్రాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఉపాధి హామీల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఎంపీపీ సూచించారు. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు అభివృద్ధిపై సర్పంచులు, ఎంపీటీసీలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని శాఖల అధికారులు సమావేశానికి ఎందుకు హాజరు కాలేదని పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు సభ్యులు గళమెత్తి ప్రశ్నించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యల అధికంగా ఉన్నాయని విద్యుత్ అధికారులు స్పందించి సమస్యలను తీర్చాలని సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా విద్యాశాఖ వ్యవస్థలో కూడా ఉన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని సర్పంచులు కోరడం జరిగింది .మరి ప్రాముఖ్యంగా మండల కేంద్రమైన సీతారాంపురం లో ప్రయాణికులకు , యాత్రికులకు, ప్రజలకు బస్టాండ్లో కనీస సౌకర్యాలు కూడా లేవని అనేక ప్రాంతాల నుంచి వస్తున్నా ప్రజలకు ప్రజా మరుగుదొడ్లు కూడా అందుబాటులో ఉన్నా నిరుపయోగంగా ఉన్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవాళ్ళకు కూడా మరుగుదొడ్లు లేక స్త్రీలు, పెద్దలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందికి లోనవుతు న్నారన్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు మండలంలోని కొన్ని గ్రామాలలో చిన్నారులు, మధ్య వయస్కులు, వృద్ధులు, జలుబు, దగ్గు,జ్వరాలతో బాధపడుతున్నారని కొందరు ప్రజలు మండిపడుతున్నారు. మండలంలో నేషనల్ హైవేలు పూర్తయిన తర్వాత అనేక విధాలుగా రోడ్డు ప్రమాదాలు రోజురోజుకి మితిమీరి పోతున్నాయని వాటి నియంత్రణకు హైవే అథారిటీ అధికారులు ,నిర్వాహకులు త్వరగా చొరవ చూపాలని కోరారు.కావున ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని ఎంపీపీ అధికారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో




ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, జడ్పిటిసి రమణారెడ్డి, ఉపాధ్యక్షులు బసిరెడ్డి కృష్ణారెడ్డి, మారంరెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్,ఇంచార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్ ,ఎంపీటీసీలు పంచాయతీల సర్పంచులు మరియు కొన్ని శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

## సీతారామపురం హైవే కూడలిలో ఆర్టీసీ బస్సు, కారు.. ఢీ.....!




**సీతారామపురం( అక్టోబర్ 9) ప్రజా జ్యోతి న్యూస్** మండలం లోని హైవే కూడలి వద్ద గురువారం ఉదయం కారు, ఆర్టీసీ బస్సు ఢీ కొట్టుకున్నాయి. స్థానికుల వివరాల మేరకు..బస్సు ఉదయగిరి వైపు నుంచి సీతారామపురంకి, కారు పోరుమామిళ్ల వైపు నుంచి సిఎస్ పురం వైపు వెళుతుంటే రోడ్డు క్రాసింగ్ టైంలో ఈ ప్రమాదం జరిగింది. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది.ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. మండలంలో హైవే రోడ్లు పూర్తయిన తర్వాత ఇప్పటికీ సుమారు అనేక ప్రాంతాలలో పశువుల ద్వారా మరియు అనేక విధాలుగా బైక్ , ఆటో , కారు ప్రమాదాలు ఎక్కువైతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఒకరి నిర్లక్ష్య ధోరణికి మరొకరి ప్రాణం బలవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కూడలిలో వేగ నియంత్రణకు గాను స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుచేసిన అటుగా వాహనదారులు రాకుండా హైవే నిబంధనలను పాటించకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలు గురి చేస్తున్నారని వీటిపై అధికారులు దృష్టి సాధించి వాహన చోదకులకు అవగాహన కల్పించాల్సిన ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.స్థానిక ఎస్ఐ శివ క్రిష్ణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆర్టీసీ ఎండీ ని జిల్లా ఎస్పీ మర్యాదపూర్వక భేటీ



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 09 (జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సీహెచ్. ద్వారకా తిరుమల రావు గారు నేడు (గురువారం) అన్నమయ్య జిల్లాకు విచ్చేశారు. గతంలో డీజీపీగా విశేష సేవలందించిన శ్రీ ద్వారకా తిరుమల రావు గారిని, మదనపల్లి లోని వెన్నెల గార్డెన్ లో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా, ప్రజారవాణా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై వారిరువురూ ఆత్మీయంగా చర్చించుకున్నారు. జిల్లాలో బస్సు ప్రయాణికుల భద్రతను మరింత పెంచడం, ముఖ్యంగా బస్ స్టేషన్లలో భద్రతా చర్యలను పటిష్టం చేయడంపై చర్చించారు.శ్రీ సీహెచ్. ద్వారకా తిరుమల రావు (ఆర్టీసీ ఎండీ) గారు మాట్లాడుతూ"ఆర్టీసీ ప్రయాణికులకు నిరంతరం సురక్షితమైన మరియు నమ్మకమైన సేవలను అందించడానికి కట్టుబడి ఉంది. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎస్పీ గారు చూపుతున్న చొరవ అభినందనీయం. పోలీస్ శాఖ సహకారంతో బస్సులు, బస్ స్టేషన్లలో భద్రతను మరింత పెంచుతాం. ప్రజలు నిర్భయంగా ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలన్నారు."జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మాట్లాడుతూ."రాష్ట్రంలో ఉన్నత పోలీస్ అధికారిగా సేవలందించి, ప్రస్తుతం ఆర్టీసీకి సారథ్యం వహిస్తున్న శ్రీ ద్వారకా తిరుమల రావు గారు అన్నమయ్య జిల్లాకు రావడం గౌరవంగా ఉంది. ప్రయాణికుల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యత. ముఖ్యంగా మహిళా ప్రయాణికుల రక్షణకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని అందిస్తాం అన్నారు.

# పవన్ కల్యాణ్ గారు, చంద్రబాబు గారు కలిసి మళ్ళీ 2014-19 మధ్య చేసిన డైవర్షన్ పాలిటిక్స్ ప్రయోగానికి తెరలేపినట్టు ఉంది

వైఎస్ఆర్ సీపీ స్టేట్ సోషల్ మీడియా విభాగం
జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా (ప్రతాప్)** జగన్ అన్న తమ ప్రభుత్వ కాలంలో మెడికల్ విద్య, ఆరోగ్య రంగాల్లో తీసుకువచ్చిన మార్పులను రక్షించుకోవాలని పేదవారికి అండగా ఉండాలని పోరాటానికి దిగారు ఇందులో భాగంగా నర్సీపట్నం మెడికల్ కాలేజి పర్యటనకి శ్రీకారం చుట్టారు.. ఉద్యమగడ్డ ఉత్తరాంధ్ర నుండి మొదటి అడుగు వేయబోతున్నారు. ఐతే కచ్చితంగా చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు వస్తాయని రాజకీయ పరిజ్ఞానం ఉన్నవారికి ఇట్టే తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ప్రజల దృష్టిని మరల్చటానికి మళ్ళీ 2014-19 మధ్య చంద్రబాబు పవన్ కళ్యాణ్ వాడిన డైవర్షన్ స్ట్రాటజీకే పదును పెట్టారు... సరిగ్గా జగన్ అన్న పర్యటన ఉన్న రోజునే హడావిడిగా పవన్ కళ్యాణ్ ఉప్పాడ పర్యటన పెట్టుకున్నారు. 2014-19 మధ్య చేసిన ఇటువంటి డైవర్షన్ పాలిటిక్స్ చూస్తే. 1) జగన్ అన్న వెనకాలే పవన్ కళ్యాణ్ గారి పర్యటన. 2015 మార్చ్ 3 ం తాడేపల్లె , మంగళగిరి , తుల్లూరు మండలాలలో జగన్ అన్న పర్యటన చెయగానే వెంటనే అక్కడికి పవన్ కళ్యాణ్ (రెండు రొజులకి) 2015 మార్చి 5న ఉండవల్లి, ఎర్రబాలెం, బేతపుడి, తుల్లూరులో పర్యటించారు. (రాజధాని అవసరమే రైతులని ఒప్పించి తీసుకొండి అని సలహ ఇచ్చి వచ్చారు ) 2) ధర్నకి పిలుపు ఇచ్చిన జగన్ అన్న, దానికన్న ముందు పర్యటన పెట్టుకున్న పవన్ కళ్యాణ్ నాటి ప్రభుత్వం చెస్తున్న అడ్డగోలు భూసేకరణ పై ప్రజలు, రైతులు, రైతు కూలీలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు , ప్రజా సంఘాలు, రైతు కూలి సంఘాలు ఆగస్టు 25-2015 న బంద్ కి పిలుపునిచ్చాయి , ప్రతిపక్ష నాయకుడు జగన్ అన్న అంతకుముందే 26న ధర్న కి పిలుపునిచ్చి ఆయనే స్వయంగా వస్తా అన్నారు , ఇలా అన్నారో లేదో పవన్ కళ్యాణ్ గారు అక్కడికి వచ్చి బలవంతంగా భూములు లాకొవద్దు , వాళ్ళకి నచ్చితే తీసుకొండని ప్రభుత్వానికి చెప్పారు.అక్కడ ప్రభుత్వం మీద వచ్చిన వ్యతిరేకతని జగన్ అన్న ఎక్కడ లాభం పొందుతాడొ అని పవన్ ని అడ్డం పెట్టి పవన్ చెప్పాడు భూసేకరణ తాత్కాలికంగా వాయిదా వేశారు అనే భావన కలిగే లా చెసి. (తరువాత గుట్టుచప్పుడు కాకుండా బెదిరించి భయపెట్టి భూసేకరణ చేశారు బయటకి రాజధాని రైతులు మొత్తం ఇష్టంగ 33వేల ఎకరాలు ఇచ్చారు అని చెప్పారు ) 3) అగ్రి గొల్డ్ జగన్ అన్న వెనకాలే పవన్ కళ్యాణ్ 2017 మార్చ్ 23 న జగన్ అన్న దీక్ష చెస్తున్న భాదితుల దగ్గరికి వెళ్ళి మీకు అండగా ఉంట మీరు అధైర్య పడద్దు ఏవ్వరు ఆత్మహత్య చెసుకొవద్దు, న్యాయం జరిగేలా చంద్రబాబు మీద ఒత్తిడి తెస్తా , ఒకవేల ఈ రెండు ఏళ్ళలో ఆయన స్పందించకపొతే తరువాత మీకు ఎలా న్యాయం చెయాలో నాకు తెలుసు 1,182 కొట్లు కేటాయించి 14 లక్షల మంది అగ్రిగొల్డ్ భాదితులని నేను ఆదుకుంట , చనిపొయిన వారికి 3 లక్షలు ఇచ్చే ఏర్పాటు చేస్తాం , ఎవ్వరు అధైర్య పడద్దు అని భరొసా ఇచ్చి ధీక్ష విరమింప చేశారు , సరిగ్గ ఆరు రొజుల తరువాత మార్చ్ 30న పవన్ కళ్యాణ్ గారు అగ్రిగొల్డ్ భాదితులతొ ముఖాముఖీ కార్యక్రమం ఏర్పాటు చేసి అగ్రిగొల్డ్ విషయం కొర్టులో ఉంది, ఏజెంట్లది తప్పులేదు ముళ్ళ మీద గుడ్డ పడింది జాగ్రత్త గా తీసుకొవాలి ప్రభుత్వం దీనిని పరిష్కరించాలి అని చంద్రబాబు కి నొప్పి తగలనియకుండా చెప్పారు . 4) జగన్ అన్న రైతు దీక్ష విరమించిన 30 నిమషాలకే పవన్ ప్రకటనరాష్ట్రంలో దళారీల వలన మిర్చి,పత్తి,కంది,పసుపు రైతులు మద్దతు దర లేక పండించిన పంట అమ్ముకొవటానికి అవస్తలు పడుతుండటం చూసి , ప్రభుత్వం నుంచి ఎంతకి చెలనం లేకపొవటంతో జగన్ అన్న గారు గుంటూరులో 2017 మే 1,2 తారీకులల్లో దీక్ష చెపట్టారు , ఇలా చెపట్టి2వ తారీకు దీక్ష విరమించగానే, పవన్ గారు రైతులకి మద్దతు ధర కల్పించాలి అని ప్రకటన విడుదల చెశారు. 5) జగన్ అన్న పాదయాత్ర .. పవన్ ప్రత్యక్ష రాజకీయాల ప్రకటనరాష్ట్రంలో తెలుగుదేశం పాలనలో అవినీతి , అకృత్యాలు పతాకస్థాయికి చెరి ప్రజలని గ్రామ గ్రామాన కమిటీలు వేసుకుని పీక్కుతింటుంటే , జగన్ అన్న గారు వీరికి అండగా తొడుగా ఉండటానికి అక్టొబర్ 27 నుండి 3వేల కిలొమీటర్లు , ఆంధ్ర ప్రదేశ్ లొని ప్రతి జిల్లాకి పాదయాత్రగా వస్తా అని ప్లీనరీలో జులై 9 న ప్రకటించారు.పవన్ కల్యాణ్ గారు జులై 31 న ఉద్దానం అని చెప్పి చంద్రబాబు గారిని కలిసి సుమారు గంట సేపు చర్చలు జరిపి బయటకి వచ్చి నేను అక్టొబర్ నుండి పూర్తి స్థాయి రాజకీయాలలొకి వస్తా అని ప్రకటించారు , పైగా నేను కమిట్ అయిన సినిమాలు ఉన్న డైరెక్టర్లని, ప్రొడ్యుసర్లకి నచ్చ చెప్పుకుని వస్తా అని చెప్పారు , ముందు నుండి ప్లానింగ్ ఉంటే సినిమాలు ఎందుకు ఒప్పుకున్నారు అని ఒక ప్రశ్న. 6) వైసిపి పొలవరం టూర్ పెట్టుకున్న రొజే పవన్ పొలవరం టూర్ పొలవరంలో జరుగుతున్న అవినీతి ని ప్రజలకి తెలియచెయటానికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ డిసెంబర్ 7 న పొలవరం పర్యటన చెస్తున్నం అని డిసెంబర్ 2 న ప్రకటించగానే , పవన్ కల్యాన్ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టి పెట్టుకున్న డిసెంబర్ 7 నే పొలవరం టూర్ చెస్తాం అని డిసెంబర్ 5న ప్రకటన విడుదల చేశారు. 7) ఫాతిమా కాలేజీ సమస్య (జగన్ అన్న వెనక పవన్ కళ్యాణ్) నవంబర్ 10న పాదయాత్ర లొ ఉన్న జగన్ అన్న ని ఫాతిమా కాలేజీ విద్యార్ధులు కలిసి తమ సమస్యని వివరించారు వెంటనే జగన్ అన్న గారు దీని మీద స్పందించాలి అని ప్రతిపక్షంలో ఉండి కూడా తన భాద్యతగా కెంద్రానికి లేఖ రాశారు తన యం.పీ




లతో అంతక మునుపూ కూడా రాజ్య సభలొ , ప్రస్థావన తెప్పించారు.. ఇలా జగన్ అన్న గారిని కలిసిన ఫతిమా కాలేజి వాళ్ళని అప్పటికి అప్పుడు పవన్ టూర్ పెట్టుకుని డిసెంబర్ 7న పిలిపించుకుని వారంలో మీ సమస్యని పరిష్కరిస్తా అని చెప్పి జగన్ ని విమర్శించి వెళ్ళిపొయారు రాష్ట్ర ప్రభుత్వంతో పొత్తులో ఉండీ కూడా కనీసం ఒక లేఖ కూడా రాయకుండా అజ్ఞాతవాసి ఆడియొ ఫంక్షన్ లొ బిజీ అయిపొయారు. 8) సామాజిక వర్గ బలంని కాపాడుకొవటం కొసమే పవన్ పొరాటయాత్ర ? గొదావరి జిల్లాలలొ పవన్ సామాజిక వర్గ ఓట్ల ప్రభావం అధికం అని రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారికి తెలుసు , 2018 మే 13 న కృష్ణ జిల్లా దాటి పచ్చమ గొదావరి జిల్లాలొకి జగన్ అన్న గారి పాదయాత్ర రాగానే వారం తిరగకుండా పవన్ కల్యాణ్ హటాత్తుగా మే 20 2018 నాడు పొరాటయాత్ర అంటు ఇచ్చాపురం నుండి బయలుదేరాడు మొదట 175 నియొజకవర్గాలు పర్యటిస్తా అని చెప్పిన పవన్, జగన్ అన్న గారి పాదయాత్ర ఉత్తరాంధ్ర జిల్లాలొ సాగేదాక ముక్కలు ముక్కలుగా ఊత్తరాంధ్రా కొస్తా జిల్లలొ పొరాటయాత్ర పేరుతొ తిరిగిన పవన్ , జగన్ అన్న గారి పాదయాత్ర ఇచ్చాపురం లొ 2019 జనవరి 9న ముగుస్తుంది అని ప్రకటించగానే పవన్ కల్యాణ్ 2019 జనవరి 7న పొరాటయాత్రను అర్థాంతరంగా ఆపేశారు. ప్రత్యేక హొదా కొసం పొరాట యాత్ర ముందు చెప్పిన నిరాహారదీక్ష ఉసేలేదు , ఇవన్ని చూస్తే కొస్తా జిల్లాలొ జగన్ అన్న గారు ఎక్కడ బలపడతారొ అని చంద్రబాబు ఏజెంట్ గా వచ్చి జగన్ అన్న గారి మీద అకారణంగా నిందారొపణలకి, దూషణకి దిగారు పవన్ కళ్యాణ్ ఇలా జరిగిన వరుస సంఘటనలు చూస్తే జగన్ అన్న అనే శక్తి ని అడ్డుకొవటానికి చంద్రబాబు గారు పవన్ కళ్యాణ్ గారి ని ఎప్పుడు డైవర్షన్ కోసం ప్రయొగిస్తున్నరనే స్ట్రాటజీ ఇట్టే అర్థమైపోతుంది. గత 5 ఏళ్ళు అదే చేసి ప్రజలని మోసం చేయబోయారు. ఇప్పుడు అదే మోసకారి స్ట్రాటజీ ని మరోసారి ప్రయోగించి ప్రజలని మాయ చేయాలని నిశ్చయం చేసుకున్నారని తెలిపోతుంది. అని మజ్జిగ పాల్ రెడ్డి అన్నారు.

# వినియోగదారులకు అంతరాయంలేని విద్యుత్ ను అందించడమే ధ్యేయం

విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సురేందర్ నాయుడు

**రాయచోటి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించడమే ధ్యేయమని విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సురేందర్ నాయుడు పేర్కొన్నారు.గురువారం రాయచోటి పట్టణంలోని విద్యుత్ సర్కిల్ ఆఫీస్ గల ఎస్.ఈ.కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సురేంద్ర నాయుడు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సూచనలు సలహాలు ఇచ్చారు.ముఖ్యంగా వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ ఉప కేంద్రాలలో,విద్యుత్ లైన్లలో మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.అలాగే కొత్తగా సర్వీసులు తీసుకున్న విద్యుత్ వినియోగదారులకు ఎస్.ఓ.పి.నాన్స్ ప్రకారము సర్వీస్ కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు.అంతేగాక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా ముందుగానే అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయినచో త్వరితగతిన వాటిని పునరుద్ధరించాలని ఆదేశించారు. అలాగేఅధిక లోడు ఉన్న ప్రాంతాలలో అడిషనల్ ట్రాన్స్ఫార్మర్స్ బిగించి లో ఓల్టేజీ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులం దరికీ పి.ఎం.సూర్య ఘర్ సోలార్ రూఫ్ టాప్ బిగించుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.విద్యుత్ ఉద్యోగులు, ఓ అండ్ ఎం స్టాఫ్ అందరూ వినియోగదారులకు అందుబాటులో ఉండి వారికి




నాణ్యమైన విద్యుత్ అందజేయాలని సూచించారు .విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు అందరూ సోలార్ రూఫ్ టాప్ లు అమర్చుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సూపరింటింగ్ ఇంజనీర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అన్నమయ్య సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అకౌంట్స్ స్టాఫ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన...

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 9( ప్రజా జ్యోతి న్యూస్)** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని స్థానిక బెజవాడ బుజ్జమ్మ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం జరిగింది. సంస్థ రీజనల్ మేనేజర్ రాజేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత సమక్షంలో విద్యార్థులకు వ్యవసాయం చేసే సమయంలో తండ్రి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి విద్యార్థి తమ తండ్రికి పొలంలో పురుగుల మందులు పిచ్చుకరి చేసేటప్పుడు తప్పనిసరిగా చేతికి గ్లౌజులు, ముక్కుకు మాస్క్ ధరించాలని వారు సూచించారు. అంతేకాక పొలం వద్ద సోపుతో చేతులను, కాళ్లను, మొహాన్ని శుభ్రం చేసుకుని అటు తర్వాత ఇంటికి వచ్చేలా తండ్రికి బిడ్డలే సూచించాలని వారు సలహాలు ఇచ్చారు. అనంతరం డ్రాయింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థిదశనుండే ఇటువంటి అవగాహన ఏర్పాటు చేయడం ద్వారా వారికి తగిన జ్ఞానం కలుగుతుందన్నారు. సంస్థ వారు చెప్పిన సూచనలు తీసుకొని తప్పనిసరిగా పాటించడం ద్వారా అటు కుటుంబం కూడా సంతోషంగా ఉంటుందన్నారు. సంస్థ ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించడం తోపాటు వారికి డ్రాయింగ్ కాంపిటీషన్లు ఏర్పాటు చేసి ప్రోత్సహాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగస్తులు యగ్నిత, సందాని, వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పోస్టర్ ఆవిష్కరణ..!

**సీతారామపురం(అక్టోబర్ 9)ప్రజా జ్యోతి న్యూస్** మండలంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కి సంబంధించిన పోస్టర్లను గురువారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు టీడీపీ మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు ఆధ్వర్యంతో సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్,ఎస్సీ సెల్ జిల్లా నేత నేలటూరు జాషువా ఆవిష్కరించారు. రాష్ట్రంలో జీఎస్టీ 2.0 ద్వారా పొందగలిగే లాభాలు, నిత్యావసర వస్తువులపై తగ్గింపులు, సాధారణ ప్రజలకు అందే సౌకర్యాలు గురించి ప్రచారం అవసరమన్నారు.కూటమి ప్రభుత్వం నిర్ణయంతో రాష్ట్రంలో ప్రతి ఇంటికి 15000 రూపాయల మేర లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలతో అనేక మేలులు జరుగుతున్నాయని కొనియాడారు .సూపర్ సిక్స్ లో భాగంగా ప్రత్యేకంగా నారీమణులకు శ్రీ శక్తి అనే పథకంలో ఉచితంగా బస్సులో ప్రయాణం కల్పించడం మన రాష్ట్రంలో ఇదే మొదటిసారి అని తెలిపారు. అదేవిధంగా జీఎస్టీ 2.0 ద్వారా రైతన్నలకు వ్యవసాయ పరికరాలపై ఐదు శాతం రేట్లు తగ్గడం జరిగినదని దీని ద్వారా రైతన్నలకు వ్యవసాయం లాభసాటి కానున్నదని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు మొదలుకొని సాఫ్ట్వేర్ ఉద్యోగస్తుల వరకు ప్రతి ఒక్కరికి జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్ ద్వారా లాభం చేకూరుతుందని ప్రజలందరూ దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు మారంరెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు నెలటూరు జాషువా, మాజీ ఎంపీటీసీ సభ్యులు గెంటన శేఖర్, పసుపులేటి వికాస్, తోట ఏడుకొండలు, కిరణ్ ,విజయ్ , ఓబయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ రంగ సంస్థలపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:(సెప్టెంబర్ 08,ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ గురువారం అమరావతిలోని ఏపీ అసెంబ్లీ హాల్లో గురువారం జరిగిన పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ కమిటీ (పి.యు.సి) సమావేశంలో పాల్గొన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ మన రాష్ట్రంలో 52 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వహణ, పని తీరును, ఖాతాలను, ఆదాయ వ్యయ నివేదికలను, ఆడిట్ సమాచారాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల్లో పారదర్శకత, సమర్థత ఉండేలా, అవినీతి, నిర్లక్ష్యం, నష్టాలపై క్లుప్తంగా విచారణ చేసి, ప్రభుత్వానికి, శాసనసభకు నివేదికలు అందిస్తున్నట్లు వెల్లడించారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ప్రభుత్వ రంగ సంస్థల్లో స్వచ్ఛత, సమర్థత, ప్రజాధనం వినియోగంపై సమగ్రంగా విశ్లేషించి తగు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సహచర పి.యు.సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దేవం గ్రామంలో గేదెల ఆకస్మిక మరణాలపై పరిశీలన నివారణ చర్యలు ప్రారంభం

.కలెక్టర్ కీర్తి చేకూరి

**తాళ్లపూడి ,అక్టోబర్9,ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో గేదెల ఆకస్మిక మరణాల ఘటనపై జిల్లాయంత్రాంగం సమగ్ర పరిశీలన చేపట్టినట్లు , పశుసంవర్ధకశాఖ నిపుణుల బృందాలు గ్రామం లో స్థల పరిశీలన నిర్వహించి, నమూనాలను సేకరించి ప్రయోగశాలల పరిశీలనకు పంపినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రాథమిక నివేదికల ప్రకారం, పరాన్నజీవి వ్యాధులు మరియు వైరల్ ఇన్ఫెక్షన్ల సమ్మేళనమే ప్రధాన కారణంగా గుర్తించబడిందని, బాధితపశువులకు అవసరమైన వైద్య సహాయం, డీవార్మింగ్ మరియు కీటక నియంత్రణ చర్యలు తక్షణమే ప్రారంభించబడినట్లు ఆమె తెలిపారు.పశువుల ఉచిత వైద్యం, సలహాలు అందించేందుకు మొబైల్ వెటర్నరీ టీమ్లను పంపినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పశు సంవర్ధక శాఖపర్య వేక్షణను బలోపేతం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పశు వుల్లో ఏవైనా అనారోగ్య లక్షణాలు గమనించిన వెంటనే సమీప వెటర్నరీ వైద్యుడు లేదా గ్రామ సచివాలయ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం పశువుల ఆరోగ్యరక్షణ, రైతుల ఆర్థిక భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వానికి తగిన సిఫారసులు పంపడం జరిగిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.పశువుల పెంపకం దారులు చెరువులు, బురద ప్రాంతాల్లో పశువులను మేపవద్దని, గొర్రెలు మేకలతో కలిపి మేపకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా పశుసంవర్ధక అధికారి టి. శ్రీనివాస్ రైతులకు సూచించారు. డీవార్మింగ్, టీకాలు, కీటక నియంత్రణ కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రైతాంగం జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని, పశువుల ఆరోగ్య సంరక్షణ సంబంధించి సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేసారు



## పొగాకుకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం


పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం
ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు సహకరిద్దాం
జాతీయ పొగాకు నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీవాణి




**రాయచోటి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా (ప్రతాప్)** పొగాకు రహిత సమాజాన్ని నిర్మించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జాతీయ పొగాకు నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీవాణి కోరారు. గురువారం ఉదయం డైట్ నందు జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాణి మాట్లాడుతూ సిగరెట్టు, ఇతర పొగాకు సంబంధిత ఉత్పత్తుల యొక్క వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మనిషి యొక్క ఆయుష్ క్షీణిస్తోందన్నారు.ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు, వాటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు . ప్రభుత్వ, ప్రైవేటు ప్రైవేట్ విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై సి ఒ టి పి ఏ -2003 చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుమతి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు శివ భాస్కర్, వెంకట సుబ్బారెడ్డి, ఉపాధ్యాయినిలు బిఎస్ పద్మావతి, శివలక్ష్మి, ఛాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ విస్తృత స్థాయి సమావేశం:





**వైఎస్ఆర్సిపి బుట్టా రేణుక**

**కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నీ సగం సగమే ఇచ్చారు**

**నందవరం మండలం అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులు మాచాపురం కోటేశ్వరరావు అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారంటీ విస్తృతస్థాయి సమావేశము మరియు గ్రామ అనుబంధ కమిటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అరకొరగా అమలు చేస్తున్న పథకాల్లో అన్ని కోతలే ఉన్నాయని, బాబుకు చిత్తశుద్ధి ఉంటే సూపర్ సిక్స్ పథకాలు ఇచ్చిన హామీలన్నీ నిజంగా నేరవెర్చేవారని, ఇంటింటికీ వెళ్లి చంద్ర బాబు మోసాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయ్యిందని, సూపర్ సిక్స్ పథకాలను అరకొరగా అమలు చేసి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. చంద్రబాబుది సుపరిపాలన కాదని మోసాల పాలన అని ఎద్దేవ చేశారు. పింఛన్లలో కోతలు విధించి దివ్యాంగులకు అన్యాయం చేశారన్నారు. ఇప్పటి వరకు కొత్త పింఛన్ల మంజూరు ఊసే లేదన్నారు. ఎందరో అభాగ్యులకు ఆసరాగా ఉన్న ఆరోగ్య శ్రీని రద్దు చేసి పేదలతో చంద్రబాబు ఆడుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ప్రాణాలంటే బాబుకు లెక్కలేదని, ఎప్పుడు చూసిన కార్పొరేట్ వ్యవస్థను గూర్చి ఎక్కువగా ఆలోచన చేస్తారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్సీపీ ఆవిర్భవించిందని తెలిపారు, వైఎస్ జగన్ హయాంలో పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ లబ్ధిచేకూరిందన్నారు. చంద్రబాబు ఏ పథకం ప్రారంభించిన సగం సగమే ఇస్తారని, అన్నదాత సుఖీభవ,ఉచిత గ్యాస్, తల్లికి వందనం ఇలా అమలు చేసిన పథకాల్లో ప్రతి దాంట్లో సగమే ఇచ్చారని బుట్టా రేణుక విమర్శించారు. కె ఆర్.మురారి రెడ్డి, కనకవీడు లక్ష్మి కాంత్ రెడ్డి,ముగతి విరుపాక్షి రెడ్డి, నరహరి రెడ్డి, మాట్లాడుతూ లిక్కర్ స్కామ్లో మునిగిన కూటమి నేతలు. ఇటీవల వెలుగులోకి వచ్చిన లిక్కర్ స్కామ్లో కూటమి నేతలే ఉన్నారన్నారు. కూటమి నేతలు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా తమ స్వార్థ ప్రయోజనాల కోసం మద్యం కుంభకోణాల్లో మునిగిపోయారని మండిపడ్డారు. మొన్న పోలీసులకు పట్టుబడిన లిక్కర్ సరఫరా రాకెట్లో ఉన్న సంబంధాలు ఎక్కడికి దారి తీస్తున్నాయో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ మురారెడ్డి, రాష్ట్ర మేధావుల సంఘం నాయకులు కేఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు సోమల గూడూరు వెంకటేశ్వర రెడ్డి, నియోజవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు నది కైరవాడి చాంద్ బాషా, మండల యూత్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, మండల కార్యదర్శి నది కైరవాడి వెంకటేష్, జిల్లా స్టూడెంట్ విభాగం నాయకులు ప్రకాష్ రెడ్డి, నందవరం ఎల్లా గౌడ్,రమేష్ గౌడ్, మీసాల సంపత్ గౌడ్, నాగలదిన్నె మాజీ సర్పంచ్ ప్రభాకర్, నరసింహులు, ఎంపిటిసి అతువుల్లా, జిల్లా బీసీ నాయకురాలు హాలహర్వి సావిత్రమ్మ,, చిన్న కొత్తలి సోమన్న,హనుమంతు, మాచపురం గ్రామ నాయకులు కోటేశ్వరరావు, సర్పంచ్ కిష్టప్ప, సత్యన్న, గాలిన్న, గోపాలు, భీమన్న, దస్తగిరి, మోహన్ డీలర్, శివ, చంద్రశేఖర్ రెడ్డి, బసిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ అంబాసిడర్ క్లాప్ మిత్రలకు కనీస వేతనం అమలు చేయాలి

**గుర్తింపు కార్డులు ఇవ్వాలి**

**పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ క్లాప్ మిత్రలకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని క్లాప్ మిత్రలతో సంబంబం లేని అదనపు పనులు చేయించ రాదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. శు క్రవారం క్లాప్ మిత్రల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్యం, వాటర్ సప్లై, స్ట్రీట్ లైట్స్ తదితర పసులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు జీవో నెంబర్ 680 ప్రకారం కనీసం రూ.10వేలు వేతనం చెల్లించాలని, బకాయిలు చెల్లించాలని,కార్మికులు మరణిస్తే మట్టి ఖర్చులు ఇవ్వాలని, రాజకీయ కారణాలతో ఎవరినీ తొలగించరాదని హైకోర్టు గత ప్రభుత్వాన్ని ఆదేశించిందని అన్నారు. కానీ ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో దినదిన గండం నూరేళ్ల ఆయుషులా గ్రీన్ అంబాసిడర్ల దుస్థితి ఉందన్నారు. జీతం పెంచలేదు సరికదా కేంద్ర ప్రభుత్వ పుణ్యమా అని గత ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్లకు చెల్లించే జీతాలను పంచాయతీలకు బదలాయించారని, దీంతో వేధింపులు పెరిగాయని తెలిపారు. ఆదాయం లేదని జిల్లాలో చాలా పంచాయతీల్లో నెలలు తరబడి జీతాలు చెల్లించడం లేదన్నారు. మరణించిన కార్మికుల బిడ్డలకు ఉపాధి కల్పించి, మట్టి ఖర్చులు రూ.15వేలు, ఎక్స్ గ్రేషియా రూ.5లక్షలు చెల్లించాలని, రాజకీయ తొలగింపులు, వేధింపులు ఆపాలని డిమాండ్చేశారు. ఉద్యోగభద్రత కల్పించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలనికోరారు .ప్రజారోగ్యం కోపం గ్రీన్ అంబాసిడర్ క్లాప్ మిత్రలు చేస్తున్న పనిని గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని పై సమస్యలపై జిల్లా పంచాయతీ అధికారిని కలిసి సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రెడ్డయ్య, నర్సింహులు,రెడ్డప్ప, వెంకటరమణ, నరసింహా, శాంతి కుమారి,అంజనమ్మ, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండండి

**సబ్ యూనిట్ అధికారి జయరామయ్య**




**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలోవ్యాధులపై ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలని లక్కీరెడ్డి పల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరామయ్య అన్నారు. సోమవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో లక్కీరెడ్డి పల్లి మలేరియా సబ్ యూనిట్ పరిధిలో గల (06) పి. హెచ్. సి ల హెల్త్ అసిస్టెంట్ లతో సీసనల్ వ్యాధుల నియంత్రణ పై సమీక్ష సమావేశంనకు జిల్లా మలేరియా అధికారి ఆర్. రామచంద్ర రెడ్డి నిర్వహించడం జరిగింది. ఆర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ పురుష ఆరోగకార్యకర్తలు ప్రతీ రోజు తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించి లార్వా మరియు జ్వరాల సర్వే లను నిర్దేశించిన ఫార్మేట్ ప్రకారం నిర్వహించాలని, జ్వరపు కేసులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించాలని, రోగి పరిస్థితిని బట్టి రెఫెర్ చేయాలని, అనుమానిత జ్వరపీడితులనుండి కూడా సాంపిల్స్ సేకరించి పి. హెచ్. సి లోని ల్యాబ్ కు పంపాలని మరియు పైపు లైన్ లీకేజిలను గుర్తించి పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాలని, మరమ్మత్తులు చేయించాలని అన్నారు. గ్రామాల్లోకి అపరిశుభ్ర పారిశుధ్య వాతావరణం ఉంటే అనగా డ్రైనేజ్ బ్లాక్, దిబ్బలు, ట్యాంక్ క్లీనింగ్ వంటివి కూడ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి ఆర్థిక వనరులు పెంపొందించుకోవాలి

**– ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ,డిప్యూటీ ఎంపిడిఓ సింహాచలం**

**– సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణా తరగతులు**








**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పంచాయతీల అభివృద్ధికి ఆర్థిక వనరులు పెంపొందించుకోవాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు, డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం అన్నారు. పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో 29 పంచాయతీల సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. అనంతరం వీరు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయా వనరులైన పన్నులు , పన్నేతరాలు , ఇతర మార్గాల ద్వారా ఆదాయాన్ని సమకూర్చడం పై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. పంచాయతీలో ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి వాటిని ఉపయోగకరంగా మార్చాలని తద్వారా ఆర్థిక తోడ్పాటు అందుతుందన్నారు. మార్కెట్లు నిర్వహణ , ఖాళీగా ఉన్న స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ ల ఏర్పాటు , చేపల చెరువుల వేలం , పన్నుల విధింపు తదితర అంశాలపై పన్నులు విధించి ఆదాయ వనరులు సమకూర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం,సర్పంచులు కిలాన జ్యోతి ,పప్పల వేణు గోపాలం , కొంచాడ వనజ , రామకృష్ణ , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మందులపై తగ్గిన జీఎస్టీ పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం



**తాళ్లపూడి, అక్టోబర్9, ప్రజాజ్యోతి న్యూస్** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని, తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు"ప్రాణరక్షక మందులు,ఆరోగ్య బీమా, మరియు ముఖ్యమైన వస్తువులపై తగ్గిన జీఎస్టీ రేట్లు" గురించి వివరించారు. ప్రజలకు ఈ అవగాహన కార్యక్రమం ద్వారా తక్కువ ధరలకు అవస రమైన ఔషధాలు మరియు వస్తువులు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక గుప్తా,మండల పరిషత్ కార్యాలయసీని యర్అసి స్టెంట్ఆర్. వి.సత్యనారాయణ,జూనియర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్, సిహెచ్ఓ వెంకటేశ్వ రరావు,హెల్త్ సూప ర్వైజర్ కెఎల్ రాయ్, హెచ్ వి. ఆశాబే గం,ఏఎన్ ఎంలు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ విజేత లో ఘనంగా ప్రపంచ తపాల దినోత్సవం



**తాళ్లపూడి, అక్టోబర్9, ప్రజాజ్యోతి న్యూస్** ప్రపంచ తపాల దినోత్సవం పురస్కరించుకుని తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నందు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డా జొన్నకూటి ప్రమోద్ ఆధ్వర్యంలో విద్యార్థులు తాళ్లపూడి పోస్ట్ ఆఫీసు నందు సిబ్బందికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం స్కూల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల అకడమిక్ ఇంచార్జ్ కె కరుణ భారత దేశం లో తపాల వ్యవస్థ ను గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయుని ఆధ్వర్యంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది తాళ్లపూడి పోస్ట్ మ్యాన్ గా సేవలందిస్తున్న చల్లా నాగలింగం ను శాలువా, ప్రశంసాపత్రం మరియు పూలమలతో సత్కరించారు. అనంతరం పోస్ట్ ఆఫీసు నందు లభించే సేవలు గురించి పోస్ట్ మ్యాన్ నాగలింగం వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్, చంద్రిక, అలీ, గంగారత్నం, సలోమి, మేరీ కిరణ్మయి, చంద్రిక, సాయి లత, హేమ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ శ్రామికులు ఈ.కె.వై.సి చేయించుకోవాలి

**– డ్వామా పి.డి బి సుధాకర్**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఉపాధి హామీ శ్రామికులందరూ ఈ.కే.వై.సి చేయించుకోవాలని పి.డి డ్వామా సుధాకర్ తెలిపారు. పొందూరు పొందూరు మండలం నందివాడ గ్రామ పంచాయతీ లో జరుగుతున్న ఈ కేవైసీ విధానాన్ని గురువారం నాడు స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం ఎన్ .ఆర్.జి.ఈ.ఎస్ నిధులతో జరుగుతున్న సిమెంట్ రోడ్లు , పశువుల షెడ్ పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 – 26 ఆర్థిక సం.లో నవంబర్ 1 వ తేదీ నుండి క్షేత్ర స్థాయిలో ఉపాది హామీ పథకం నిధులతో జరుగు ప్రతీ పనికీ శ్రామికులకు ముఖ ఆధారిత హాజరు (ఫేషియల్ అటెండన్స్) మాత్రమే తీసుకోవడం జరుగుతుందన్నారు. పేమెంట్స్ జనరేట్ అయి అప్లోడ్ చేయబడి నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ అవుతాయన్నారు. కాబట్టి అన్ని గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్ లు , మేట్లు గత వారం రోజులుగా ఈ కేవైసీ చేస్తున్నారన్నారు .తక్షణమే వేతన దారులు ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఓ పైల శ్రీనివాస రావు ,ఇంజనీరింగ్ సహాయకులు నరేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ పై జీఎస్టీ తగ్గింపు ధరలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన...

**ఐ టి డి పి ఓ కె. రాములు నాయక్**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 9** పోలవరం మండలం సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపర్నెంట్ రాంబాబు ఆధ్వర్యంలో జీఎస్టి పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటిడిఏ పిఓ రాముల నాయక్, పోలవరం ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబు, ముఖ్యఅతిదురుగా పాల్గొన్నారు. పోలవరం మండలంలోని మెడికల్ షాప్ యూనియన్ కి వివిధ రకాల మందుల పై తగ్గిన జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఐ టి డి పి. ఓ. కె. రాములునాయక్, మాట్లాడుతూ.. జీఎస్టీ ధరలు తగ్గింపుతో వివిధ వస్తువులు వివిధ మందులు జీఎస్టీ అందుబాటులోకి వచ్చాయని ప్రజలు ఈ జీఎస్టీ ని సద్వినియోగం చేసుకోవాలని ఐ టి డి ఎ పి ఓ కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి కొండలరావు, పంచాయతీ సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహంపై దాడి ఘోరమైనది ప్రజాస్వామ్యానికి ఎదురుదెబ్బ

బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్







**బాపట్ల అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చిత్తూరు జిల్లాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బాపట్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ నిరసన తెలిపారు. ఆయనతో పాటు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ. సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలకు ప్రతీక అయిన అంబేద్కర్ విగ్రహం పై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్టే. ఇటువంటి ఘటనలు దేశం యొక్క ఆత్మను గాయపరుస్తాయి. దోషులను వెంటనే గుర్తించి కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము అని తెలిపారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగమే మనందరినీ ఒకే తాటిపై నిలిపింది. ఆయన ఆలోచనలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత. విగ్రహాలపై దాడి చేసే వారు చరిత్రను అవమానపరుస్తున్నారు. అంబేద్కర్ చూపిన మార్గం సమాజాన్ని సమానత వైపు నడిపే వెలుగు దీపం అని పేర్కొన్నారు.సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు ఎప్పటికీ ప్రజలలో జీవిస్తాయి. విగ్రహాలపై దాడి చేసి ఎవ్వరూ ఆ ఆలోచనలను చంపలేరు అన్నారు.అదనంగా ఆయన తెలిపారు, ప్రతీ గ్రామంలో, ప్రతీ పట్టణంలో అంబేద్కర్ విగ్రహాల సంరక్షణకు ప్రజలే ముందుకు రావాలి. సామాజిక న్యాయం కోసం పోరాడిన మహాను భావులను అవమానించే ప్రయత్నాలు సహించరాదు. ప్రజాస్వామ్యం బలపడాలంటే అంబేద్కర్ సిద్ధాంతాలు మన హృదయాల్లో నిలవాలి అన్నారు.ఈ నిరసనలో పట్టణంలోని వివిధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ నినాదాలతో ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసినందుకు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి,కేంద్ర హెూంమంత్రి అమీషాకి, టిడిపి ఎంపీలకు ఎమ్మెల్యేలకు మరియు సీఎం చంద్రబాబు నాయుడు కి సిపిఐ పార్టీ తరఫున ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్





**గుంతకల్లు అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి,కేంద్రం హెూం శాఖ మినిస్టర్ అమీషా,కి మరియు అసెంబ్లీలో ఎఫ్ సి ఆర్ ఏ పైన తమ గళాన్ని వినిపించిన తెలుగుదేశం ఎంపీలకు ఎమ్మెల్యేలకు మరియు ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి సిపిఐ పార్టీ తరఫున ప్రత్యేక హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ ఈ సందర్భంగా గురువారం గుంతకల్లు పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు జగదీష్ పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్ మాట్లాడుతూ రెండు ఉమ్మడి జిల్లాలో రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు స్వచ్ఛందంగా ప్రజలు చేయడం జరిగింది.బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నటువంటి ఆర్డిటి సేవలో మన ఉమ్మడి జిల్లాల్లో ఎంతో అవసరం అందుకోస మని సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుండి గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులు రావా లంటే ఎఫ్ సి ఆర్ ఎని రెన్యువల్ చేయాలని. పత్రికా ప్రకటన ద్వారా తెలపడం జరిగింది.బుధవారం రోజున రెన్యువల్ చేయడమైనది అని శుభవార్తను ఆర్డిటి సంస్థ చైర్మన్ తిప్పేస్వామి మాకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం వలన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టదలచిన ఈ సామూహిక దీక్షల ను విరమించుకోవడం జరిగింది. ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ వార్త తెలిసిన వెంటనే ఆర్డిటి సంస్థకు ఏ చిన్నపాటి సమస్య వచ్చినా భారతకమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ మద్దతు తెలపడం జరిగింది.ప్రధానంగా గుంతకల్లులో కొన్ని ఏళ్ల తరబడి సమస్యల పరిష్కారం కానటువంటివి మరియు ప్రజాప్రతినిధులకు మరి అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్నా గాని పట్టించుకున్న పాపాన పోలేదు.. అందుకోసమని ఈనెల14వ తేదీ నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలో కార్యచరణకు పూనుకోవడం జరిగింది. ప్రధానంగా గుంతకల్లు పట్టణంలో కసాపురం మోరి దగ్గర ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించా లని,ఆలూరు రోడ్డు నుంచి ఆర్టీసీ డిపో వరకు రోడ్లో పూర్తిగా అధ్వమాన స్థితిలో ఉండటం వలన యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నందున దృష్టిలో పెట్టుకొని రోడ్లు మరమ్మతులు చేపట్టాలని. గుత్తి నుండి గుంతకల్లు నేషనల్ హైవే రోడ్ లో మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలని.బళ్లారి గేటు దగ్గర రైళ్లు రాకపోకలు ఎక్కువ అక్కడగానే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని,మైనార్టీ ఉర్దూ కళాశాలను వెంటనే ప్రారంభించాలని.పలు డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమ బాట పట్టడమైనది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవిందు ఏఐటీయూసీ జిల్లా నాయకులు మహేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్. సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్.

అవగాహన కల్పించిన సిహెచ్ఓ కె బి కె యస్.మేష్ రెడ్డి.


ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బి.దుర్గారావు.



**పోదూరు అక్టోబర్ 9 ప్రజాజ్యోతి న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ఆరోగ్య సేవలు చవకగా చేయడం ప్రతి కుటుంబం భీమా సౌకర్యం పొందేలా,ఆరోగ్య జీవితం కోసం సూపర్ అదా చేయడం శుభపరిమాణం అని పోదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి (సిహెచ్ఒ )కె బి కె యస్ రమేష్ రెడ్డి అన్నారు.పోదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా సిహెచ్ఓ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో జీఎస్టీ తగ్గించడం వలన మందులు శాతం పెరిగి రోగులు మరింత ప్రయోజనం పొందుతారని తెలిపారు.ఈ జీఎస్టీ సంస్కరణ వలన ప్రాణ రక్షణ మందులు ధరలు తగ్గటం,ఆరోగ్య జీవిత బీమా తీసుకోవడం సులభం అవుతుంది అని ఆస్పత్రులు ల్యాబ్ లు పరికరాలు చవక గా తెచ్చుకోవడం,ప్రజల్లో ఆరోగ్యం ఫిట్ నెస్ అవగాహన పెరుగుతుంది అని పేర్కొన్నారు.సాధారణ మందులు టెస్టింగ్ కిట్లు, వైద్య ఆక్సిజన్ 18, 12 శాతం నుండి 5 శాతం కు తగ్గాయని ప్రాణ రక్షక మందులు 0 శాతం చేసారని తెలిపారు జీఎస్టీ 2.0 సంస్కరణలు వలన ప్రతి కుటుంబనికి ఆరోగ్యం భద్రత ఆదా అనే మూడు లాభాలు తెస్తున్నాయి అని తెలిపారు.ఈ సదస్సులో పాల్గొన్న బ్యాంక్ మేనేజర్ బి.దుర్గా రావు మాట్లాడుతూ ప్రమాద బీమా కొరకు అతి తక్కువ ప్రీమియం చెల్లించి ఎక్కువ కవరేజ్ అవుతాయి అని ఇది కూడా 18 శాతం నుంచి 0 శాతం చేసారని తెలిపారు.అలాగే మెడికల్ ఏజెన్సీ ప్రతినిధులు ఎన్టీఆర్ వైద్య సేవ ప్రతినిధులు, ఐసిడిఎస్ ప్రతినిధులు హాజరయ్యి పలు విషయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ చాందిని,యస్ అనిత,జీఎస్టీ ఛాంపియన్స్ పి.నాగ రత్నం ఏసీడీపీఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి.హేమతులసి, కె మోహన రాణి,జె సత్యనారాయణ ఎంపీహెచ్ ఒ , వీరమ్మ ,పద్మ హెల్త్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం ర్యాలీ నిర్వహించారు.

## కుంకాల, చేగొండపల్లి సాంఘీక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసిన...

ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 9** పోలవరం మండలంలోని కుంకాల, చేగొండపల్లి సాంఘీక సంక్షేమ వసతి గృహాలను ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు గురువారం తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించమని ఆయన అన్నారు. వసతి గృహాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, తాగునీరు, భోజనం మొదలైన వాటిని తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి వార్డెన్ కి వివరించారు. అనంతరం విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు వాడే బాత్రూంలను ఆయన పరిశీలించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలో ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 9** కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పేర్కొన్నారు, ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమం దిశగా దీపం-2 పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని ప్రతి విద్యార్థికి నగదును అందజేస్తున్నామన్నారు అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అది సూపర్ హిట్ అయిందని ఈ సందర్భంగా డైరెక్టర్ తెలియజేశారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెట్టిన మొదటి సంతకం డీఎస్సీ నిర్వహించడం అపాయింట్మెంట్ ఇవ్వడం జరిగినదాని తెలియజేశారు. స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు కూడా ఇవ్వడం జరిగినది. క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఈ కూటమి ప్రభుత్వంలోనే జరిగిందని డైరెక్టర్ హర్షం వ్యక్తం చేశారని జగదీశ్వరి పేర్కొన్నారు, ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమం దిశగా దీపం-2 పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని ప్రతి విద్యార్థికి నగదును అందజేస్తున్నామన్నారుఅలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అది సూపర్ హిట్ అయిందని ఈ సందర్భంగా డైరెక్టర్ తెలియజేశారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెట్టిన మొదటి సంతకం డీఎస్సీ నిర్వహించడం అపాయింట్మెంట్ ఇవ్వడం జరిగినది తెలియజేశారు, స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు కూడా ఇవ్వడం జరిగినది, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఈ కూటమి ప్రభుత్వంలోనే జరిగిందని డైరెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి సేవలు భేష్

మోడల్ ఫౌండేషన్ స్కూల్ రాష్ట్ర అధికారి కుసుమ



రికార్డులను పరిశీలిస్తున్న రాష్ట్ర అధికారిణి కుసుమ

**చాగలమర్రి , అక్టోబర్ 09(ప్రజా జ్యోతి న్యూస్ )** ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ , చాగలమర్రి మండలంలోని కదిరిపురం తాండ అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న సేవలు భేష్ అని రాష్ట్ర మోడల్ ఫౌండేషన్ స్కూల్ అధికారిని కుసుమ అన్నారు. గురువారం కదిరిపురం తండా లో నిర్వహించబడుతున్న పూర్వ ప్రాథమిక విద్యా విధానంపై పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో టీచరు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన పి పి 1, పి పి 2 పుస్తకాలను పిల్లలకు టీచర్లు ఏ విధంగా వ్రాయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తెలుగు, ఇంగ్లీష్ అక్షరాలను గుర్తించేందుకు ఇటువంటి విధానాలు ఉపయోగిస్తున్నారో పిల్లలను ప్రశ్నలు అడిగి తెలుసుకోవడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితం కదిరిపురం తండా అంగన్వాడి కేంద్రం ప్రత్యేక కేంద్రంగా అధికారులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయం నుండి పాఠశాలలను పర్యవేక్షించి సమాచారం సేకరించారు. మట్టి బొమ్మలను, వివిధ రకాల చిత్ర పటాలను అంగన్వాడి కేంద్రంలో అలంకరించడంతో అంగన్వాడి టీచర్ బాలకులాయమ్మను, అంగన్వాడి సహాయకురాలు చంద్రమ్మను, అభినందించారు. పరిశీలనలో రాష్ట్ర మోడల్ ఫౌండేషన్ స్కూల్ సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, ఎంఈఓ అనురాధ, సిఆర్పి అమీర్ ఖాన్ , తదితరులు ఉన్నారు.

## ఉచిత మెగా విద్య శిబిరానికి విశేష స్పందన



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో 110 మంది కారు పరీక్షలు చేయించుకోగా 50 మందిని ఆపరేషన్ కు రిఫర్ చేశారు. ఆపరేషన్ చేయించుకునే వారిని ఉచితంగా బస్సులో ఆసుపత్రికి తీసుకెళ్లనున్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలిక్ జానీ జాక్సన్ ,ప్రభుత్వ ఆప్తమాలిక్ బి రామ చంద్ర రావు , క్యాంపు సీనియర్ మేనేజర్ ఎన్ అప్పల రాజు,నర్స్ అనిత ,సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ , సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ.




**ఏమ్మిగనూరు అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి ):** కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఆయనకు టీటీడీ అధికారులు ప్రత్యేక దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం శాలువాలతో సత్కరించి, స్వామివారి ప్రసాదం అందజేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషంగా ఉండాలని, రైతులు పాడి పంటలతో కళకళలాడాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎస్.పి కార్యాలయంలో ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి



**గుంతకల్లు అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):**బాంసెఫ్, బి యస్ 4, బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతిని గుంతకల్లు పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో గురువారం పట్టణ అధ్యక్షుడు బోయ రాధాకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఇంచార్జ్ మరియు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ బైనేని శ్రీనివాసరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా నాయకులు మాన్యశ్రీ కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు అనంతరం బైనేని శ్రీనివాసరాజు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కుల నిర్మూలన పుస్తకాన్ని ఒకేరోజు రాత్రి మూడుసార్లు చదివి ప్రభావితుడై తన ఉద్యోగానికి రాజీనామా చేసి అంబేద్కర్ కలలుగన్న బహుజన రాజ్యాధి కారాన్ని చేపట్టాలని తద్వారా భారత దేశంలో అత్యధిక సంఖ్య గల ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలకు ఈ స్వాతంత్ర్య ప్రతిఫలాలు అందించాలని తన జీవితాన్ని త్యాగం చేసి బహుజన సమాజ్ పార్టీని స్థాపించిన మహెూన్నతమైన రాజకీయ చతురుడు మాన్యశ్రీ కాన్షీరామ్ ని,ఈ స్వతంత్ర భారతదేశంలో రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారం మార్గం అన్న బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ఓట్లు మావి సీట్లు మీవా? ఓట్లు మావే సీట్లు మావే అంటూ నినదించి బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపించిన అలుపెరుగని పోరాట యోధుడు మాన్య శ్రీ కాన్షీరామ్ ని కొనియాడారు. భారతదేశాన్ని బహుజనులు పరిపాలించి నప్పుడే ఆ మహనీయునికి మనం అందించే ఘనమైన నివాళి అందుకు ప్రతి కార్యకర్త బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు ఎం జామిని, పట్టణ ఇంచార్జ్ జె విల్సన్ బాబు పట్టణ ఉపాధ్యక్షురాలు వడ్ల సాజిదా బేగం నియోజకవర్గం మహిళా కన్వీనర్ బి నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఈఓ డా. మహాజన్ కృష్ణ ప్రసాద్




**తాళ్లపూడి, అక్టోబర్9 ,ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం లో గణిత ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న డాక్టర్ మహాజన్ కృష్ణ ప్రసాద్ ను కుకునూరు మండల విద్యాశాఖాధికారి గా నియమితుల య్యారు. వీరు ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేగేశ్వరపురం తాళ్ళపూడి మండలం తూర్పు గోదావరి జిల్లాలో పనిచేస్తు ఏలూరు జిల్లా కుకునూరు మండలం మండల విద్యాశాఖాధికారి గా బాధ్యతలు చేపట్టిన సందర్భం గా ఎస్ సి కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ ని మర్యాద పూర్వకం గా కలిశారు మండల విద్యాశాఖాధికారి గా బాధ్యతలు చేపట్టిన సందుకు గాను కె ఎస్ జవహర్ కృష్ణ ప్రసాద్ కి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మహాజన్ కృష్ణ ప్రసాద్ రాసి ప్రచురించిన పుస్తకం "బోధన మరియు అభ్యాసన ఫలితాలను మెరుగుపరచడంలో సమాచార మరియు కమ్యూనికేషన్ సాంకేతికత పాత్ర" ను కె ఎస్ జవహర్ ఆవిష్కరించారు. పుస్తకం ను ఆవిష్కరించిన సందర్భంగా పుస్తక రచయిత మాట్లాడుతూ ఈ పుస్తకం ద్వారా బోధన మరియు అభ్యాసన ఫలితాలను మెరుగుపరచడంలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసి టి) కీలక పాత్ర పోషిస్తుందని విద్యలో ఐసిటి ని అనుసంధానించడం ద్వారా, సంస్థలు విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన అభ్యాసన అనుభవాలను అందించగలవు అని విద్యా విజయాన్ని మెరుగుపరచగలవు అని మరియు విద్యార్థుల ఖచ్చితత్వంను పెంచుతాయి అని విద్యలో ఐసిటి ని చేర్చడం ద్వారా, విద్యార్థులు అవసరమైన డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారు అని, పెరుగుతున్న సాంకేతికతతో నడిచే ప్రపంచంలో విజయానికి వారిని సిద్ధం చేస్తాయి అని తెలిపారు. గణిత ఉపాధ్యాయు నిగా విద్యార్థులను ఉన్నత విలువలతో, ఉన్నత బాటలో శిక్షణ ఇవ్వడం, ప్రముఖ సంస్థ ల నుండి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో రెండు వేలకు పైగా అవార్డులను అందుకున్నందుకు గాను మరియు వివిధ దేశాల నుండి 130 బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోనూ వీరి పేరు నమోదు అయినందుకు గాను మరియు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోనూ వీరి పేరు నమోదు అయినందుకు గాను డాక్టర్ మహాజన్ కృష్ణ ప్రసాద్ కి అభినందనలు తెలుపుతూ ఎస్ సి కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ ప్రశంసా పత్రం ను డాక్టర్ మహాజన్ కృష్ణ ప్రసాద్ కి అందచేశారు. డాక్టర్ మహాజన్ కృష్ణ ప్రసాద్ ఏలూరు జిల్లా కుకునూరు మండలం మండల విద్యాశాఖాధికారి కి ఈ సందర్భంగా తూర్పు – పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ బొర్రా గోపీ మూర్తి మరియు పలువురు విద్యాశాఖా అధికారులు, ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖాధికారులు సిహెచ్. బాలామణి మరియు సిహెచ్.నెప్రూజి మరియు స్కూలు మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మేడా సత్యనారాయణ, స్కూలు మేనేజ్మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మరియు సభ్యులు, గ్రామస్తులు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు భరతరాజు, శ్యాంశన్, చరణ్, దుర్గా ప్రసాద్, హైమావతి, భాగ్యరేఖ, సుజాత, కృష్ణ కుమారి, సతీష్ పోసి ప్రసాద్ పలువురు ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయుకులు జయకర్, సురేష్ మరియు కుటుంబ సభ్యులు ఝాన్సీ లక్ష్మీబాయి, నారాయణ సింగ్, సుజాత, పటేల్ రాజు, అనురాధ,ఈశ్వర్ జోషీ, సూర్య ప్రకాశ్, అమర్ కుమార్, వినోద్, రాజు, లక్ష్మీ ప్రసన్న, పూర్ణ మాలతి, విశ్వనాథ్, మహేశ్వరి లు కుకునూరు మండల విద్యాశాఖాధికారి డాక్టర్ మహాజన్ కృష్ణ ప్రసాద్ కు అభినందనలు తెలియచెశారు.

# చేతి వృత్తులు నేర్చుకొని మహిళలు స్వశక్తిమంతులు కావాలి



**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 09** రెడ్ క్రాస్ ఆద్వర్యంలో కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి లో నిర్వహిస్తున్న టైలరింగ్ సెంటర్లో టైలరింగ్ నేర్చుకున్న నలభై మంది మహిళలకు సర్టిఫికెట్లను వెల్దుర్తి డిప్యూటీ ఎమ్మార్వో గురుస్వామి రెడ్డి చేతులమీదుగా ఎమ్మార్వో కార్యాలయం లోని మీటింగ్ హాల్లో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ మేనేజింగ్ కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గురుస్వామి రెడ్డి మాట్లాడుతూ మహిళలు చేతి వృత్తులు నేర్చుకోవడం ద్వారా తమ జీవితంలో కఠిన పరిస్థితికి గురికాకుండా జీవించగలుగుతారని సొంతంగా సంపాదించు కుని కుటుంబానికి ఆసర అవుతారని టైలరింగ్ వృత్తిలో ప్రతిభ ఎంతుంటే సంపాదన అంతా వుందని , రెడ్ క్రాస్ ఆద్వర్యంలో మహిళలకు టైలరింగ్ నేర్పించే మంచి సెంటర్ నడపడం చాలా అభినందించదగ్గ విషయం అని తెలిపారు. వీటికి కృషి చేస్తున్న , రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు మాజీ ట్రెజరర్ జే.రఘునాథ్ రెడ్డి ని, వెల్దుర్తి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఛైర్మెన్ పోతులూరి ఆచారిని వెల్దుర్తి డిప్యూటీ ఎమ్మార్వో గురుస్వామి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగే మంచి కార్యక్రమాలకు రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు గోవిందరెడ్డి ఆశీస్సులు ఉన్నాయని తెలిపారు. గత 26 సంవత్సరాలుగా తాను రెడ్ క్రాస్ లో సేవ చేస్తున్నానని, రెడ్ క్రాస్ ద్వారా వెల్దుర్తిలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని ముఖ్యంగా వెల్దుర్తిలో రెడ్ క్రాస్ కు సొంత భవనం రాయలసీమలోనే సబ్ బ్రాంచ్ స్థాయిలో మొదటిదని తెలిపారు. మహిళలకు అనేక సంవత్సరాల నుండి టైలరింగ్ లో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్లు ఇస్తున్నామని ఇక్కడ టైలరింగ్ నేర్చుకున్న ఎంతో మంది యువతులు తమ జీవితాలలో గొప్ప స్థాయికి ఎదిగారని నేడు నేర్చుకుంటున్న వారు కూడా గొప్పగా రాణిస్తారని తెలిపారు. ఇంకా మహిళలకు చేతివృత్తులలో శిక్షణ ఇప్పించే ప్రోగ్రామ్స్ తేవడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి డిప్యూటీ ఎమ్మార్వో గురుస్వామి రెడ్డి రెడ్ క్రాస్ గౌరవ సభ్యులు జూలకంటి రఘునాథ్ రెడ్డి వెల్దుర్తి మండల సబ్ బ్రాంచ్ ఛైర్మెన్ పోతులూరి ఆచారి పరమేష్ , చంద్ర శేఖర్ , సుంకన్న, శివ కుమార్ సభ్యులు మరియు టైలరింగ్ టీచింగ్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జడ్జి బి ఆర్ గవాయ్ పై దాడి హేయమైన చర్య



**ఆళ్లగడ్డ అక్టోబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు జడ్జి బి ఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ చెప్పు విసరడం హేయమైన చర్య అని మాల మహానాడు రామోజీ ఇమ్మానుయేల్ వర్గం నంద్యాల జిల్లా ఇంచార్జి బి. చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రమళ్ళ చక్రవర్తి లు ఖండించారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణం నాలుగు రోడ్ల సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి జే ఎ సి కన్వీనర్ బీరువాల బాష మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జడ్జి బిఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ చెప్పు విసరడం దుర్మార్గం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం గా ఉన్న మన భారత దేశంలో ఇటువంటి మతపరమైన అంశాలు లేవనేత్తడం సరికాదన్నారు. దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రామోజీ ఇమ్మానుయేల్ వర్గం ఆళ్లగడ్డ అధ్యక్షులు బద్రి వెంకట నారాయణ, రుద్రవరం మండలం అధ్యక్షులు కేత బ్రహ్మం,ఆళ్లగడ్డ జకార్య, షేక్ నూర్ బాష, షెక్షావాలి, తదితరులు పాల్గొన్నారు.

## దేవమ్మ చెరువులో పశువులకు ఉచిత టీకాలు.




**సీతారామపురం(అక్టోబర్ 9) ప్రజా జ్యోతి న్యూస్** మండలం ఇంచార్జీ పశువైద్యాధికారిణి డాక్టర్ రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో గురువారం బసినేనిపల్లి పశు వైద్యశాల పరిధిలోని దేవమ్మచెరువు గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు నివారణ టీకాలు వేశారు. 4 నెలలు పైబడిన ప్రతి పశువుకు టీకాలు వేయించుకోవాలని వైద్యులు సూచించారు. టీకాలు వేయించడం వలన పశువులు పూర్తి ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ అక్తర్,విహెచ్ఎలు శైలేంద్ర, శ్వేత పాల్గొన్నారు.

## చెత్తతోటి సంపద సృష్టించండి

**ఎంపీడీవో నాగేశ్వర రావు ప్రసాద్**





**మర్రిపాడు అక్టోబర్ 09( ప్రజాజ్యోతి న్యూస్)** చెత్త తోటి సంపద సృష్టించాలని ఖాదర్పూర్ డంపింగ్ యార్డ్ ను ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన డంపింగ్ యార్డ్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వచ్చిన తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా చేసి సంపద సృష్టించాలని ఆయన అన్నారు. ఆయన వెంట పంచాయతి కార్యదర్శి ఎల్ వి ప్రసాద్ గ్రీన్ అంబాసిడర్ కన్నెమారకాల బలరాం ఉన్నారు.

## ఆర్ డి టి కి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ నిరుపేద ప్రజల తరపున కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు


**– ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.**

**ఫలించిన కూటమి నేతల ప్రయత్నం**



**గుంతకల్లు అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆర్ డీ టి కి ఎఫ్ సి ఆర్ ఎ ను రెన్యువల్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది ఉమ్మడి జిల్లా పేద ప్రజల విజయంగా పలువురు భావిస్తున్నారు. అలాగే ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ కోసం అసెంబ్లీ చట్ట సభల్లో తమ గళాన్ని వినిపించి న ఉమ్మడి అనంతపురం జిల్లా శాసనసభ్యులు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక పేద ప్రజలు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ధన్యవాదములు తెలియజేశారు. ముఖ్యంగా కూటమి నేతల ప్రయత్నం ఫలించిందని అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నటువంటి ఆర్డిటి సేవలను గుర్తించి ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసినందుకు కేంద్ర ప్రభుత్వంకు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హర్షకేతాలు వ్యక్తం వ్యక్తమవు తున్నాయని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.

## సమాచార చట్టం పై విద్యార్థులకు అవగాహన




**గుంతకల్లు అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ సాయి మహిళా డిగ్రీ కళాశాల యందు గురువారం విద్యార్థులకు సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమాచార చట్టం దరఖాస్తు చేయు విధానం, అప్పీల్, చేయు విధానం పై,చట్టం యొక్క ప్రాముఖ్యత నువివరిస్తూ,ఈ చట్టం పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఉద్దేశించబడింది అని పారలీగల్ వాలెంటీర్, లాల్ రెడ్డి, అడ్వాకెట్ తిమ్మప్ప వివరించారు. ఈ కార్యక్రమం లో సాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్, గ్రామీణ పౌర సేవా సమితి సభ్యులు రాయల్ అనిల్ కుమార్, తిక్కస్వామి, విద్యాహక్కు చట్ట పరిరక్షకులు బ్రహ్మ కుమార్ పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ సానుభూతిపరులు అనే నెపంతో కోర్టు ఉత్తర్వులను








**లెక్కచేయకుండా 6 కేసులు నమోదు.**

**లక్కిరెడ్డిపల్లె అక్టోబర్ 9,(ప్రజా జ్యోతి ప్రతినిధి)** కూటమి నేతల ఒత్తిళ్లకు తలొగ్గి వైయస్సార్సీపి సానుభూతిపరుల రేషన్ డీలర్ల పై కడప విజిలెన్స్ అధికారులు రేషన్ దుకాణాల్లో ఎటువంటి వ్యత్యాసాలు లేకపోయినా 6ఏ కేసులు నమోదు చేస్తూ, సంబంధిత డీలర్లపై పరుశపదజాలాలతో విజిలెన్స్ సీఐ నారాయణ రావు బూతులు మాట్లాడుతూ దౌర్జన్యం కు పాల్పడుతున్నట్లు పలువురు డీలర్లు వాపోతున్నారు. గురువారం మండలంలోని దిన్నెపాడు గ్రామం నరసింహారాజు గారి పల్లెకు చెందిన చౌక దుకాణం 1136007 రేషన్ షాప్ తనిఖీకి వచ్చిన విజిలెన్స్ సిఐ నారాయణ రావు తనిఖీ చేపట్టగా తనిఖీల్లో ఎటువంటి వ్యత్యాసం లేకున్నా తనకు ఇష్టం వచ్చినట్లు కేసు రాశాడని సంబంధిత డీలర్ నాగరాజు వాపోయారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం రేషన్ దుకాణం లో డీలర్ అందుబాటులో లేని విషయాన్ని గుర్తించిన గ్రామంలోని కూటమి నేతలు కొందరు రేషన్ దుకాణం ఇంటి పైనున్న వెలుతురు కోసం ఏర్పాటు చేసుకున్న రంధ్రం ద్వారా కొంతమేర బియ్యాన్ని కిందకు పోసి అనంతరం గ్రామానికి కూతవేటు దూరంలో అందుబాటులో ఉన్న విజిలెన్స్ వారికి సమాచారాన్ని అందజేసి హుటా హుటిన రేషన్ దుకాణంలోకి చొరబడి తాళాలు తెరిపించి ఉన్న స్టాకును సిఐ స్వాధీనపరుచుకున్నట్లు. ఇంటి పై నుండి కూటమి పార్టీకి సంబంధించిన కొందరు తాము లేని సమయంలో రేషన్ దుకాణంలోకి కొంతమేర బియ్యాన్ని పోసిన విషయం విజిలెన్స్ ఏ నారాయణరావుతో పాటు సంబంధిత తాసిల్దార్ క్రాంతికుమార్, ఆర్ఐ రాజేష్, వచ్చిన సిబ్బందికి ప్రత్యక్షంగా చూపించిన కూడా తమకు అవన్నీ సంబంధం లేదు స్టాకు ఉన్నంత మేరకే మేము లెక్కించి కేసు నమోదు చేయడం జరుగుతుందని డీలర్ పై, డీలర్ కుటుంబ సభ్యులపై బెదిరించే ధోరణి లో మాట్లాడినట్లు వారు వాపోయారు. ఈ మేరకు అక్కడ నిల్వ ఉన్న ఏడు క్వింటాళ్ల 90 కేజీల బియ్యం ఎటువంటి ఆర్థరైజేషన్ లేకపోయినా తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి ఇంటికి సరుకును అప్పగించి వెళ్లినట్లు డీలరు నాగరాజు తెలిపారు. అనంతరం దప్పే పల్లె గ్రామం గొల్లపల్లె లోని చౌక దుకాణము 1136016 కు చెందిన భాలే పెద్ద ఓబులేసు దుకాణం తనిఖీ చేసి ఎటువంటి వ్యత్యాసం లేకపోయినా ఆర్థరైజేషన్ లేదనే నెపంతో 6ఏ కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. లక్కిరెడ్డిపల్లి మండలంలోనే ఏ ఒక్క డీలర్కు కూడా నాలుగేళ్లుగా ఆర్థరైజేషన్ లేదనే విషయం సంబంధింత డీలర్ ఓబులేసు విజిలెన్స్ సి. ఐ.ఎదుట ప్రస్తావించగా వినకపోవడంతో పాటు డీలర్పై నోటికి వచ్చినట్లు మాట్లాడడంతో వారు చేసేదేమి లేక నిమ్మకుండ పోయామన్నారు. గ్రామంలో అనామకుడి ఇళ్లల్లో సరుకును చేర్చే ప్రయత్నం చేసిన విజిలెన్స్ సిఐ, రెవెన్యూ సిబ్బంది పై డీలర్ ఓబులేసు తాము ఏమి తప్పు చేశామంటూ తిరగబడి మాట్లాడడంతో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఈ పని చేయక తప్పడం లేదని మా చేతుల్లో ఏమీ లేదంటూ వారు ప్రాధేయపడినట్లు డీలర్ ఓబులేసు తెలిపారు. ఇదే మండలంలో గత నెలలో తనిఖీకి వచ్చిన విజిలెన్స్ సిఐ నారాయణరావు వరుసుగా మూడు రేషన్ దుకాణాలు తనిఖీ చేసి డీలర్ల పై నోరు పారేసుకోవడం జరిగిందాన్నారు. అధికారం అడ్డం పెట్టుకుని కూటమి నేతలు వైయస్సార్సీపి సానుభూతి పరులు అనే నెపంతో రేషన్ డీలర్ లపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని పలువురు డీలర్లు ఆపుతున్నారు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్న కూడా తప్పుడు కేసులు బనాయిస్తూ కూటమి ప్రభుత్వ అనుయాయులకు రెవెన్యూ సిబ్బంది పర్మనెంట్ రేషన్ డీలర్ల సరుకును అప్పగించడంపై పలువురు మండిపడుతున్నారు. ప్రభుత్వ చౌక దుకాణాలపై రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తొత్తులుగా మారిన విజిలెన్స్ సీఐ నారాయణరావు, రెవెన్యూ సిబ్బందిపై, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వారికి త్వరలో ఫిర్యాదు చేస్తామని పలువురు డీలర్లు పేర్కొంటున్నారు. రేషన్ షాప్ మిద్దె పైనుండి గావాచి ద్వారా బియ్యం పోసారూ . నాగరాజు, నరసింహ రాజు గారి పల్లె,ప్రభుత్వ చౌక దుకాణపు డీలర్. లక్కిరెడ్డిపల్లి మండలం. మేము ఇంటి వద్ద లేని సమయంలో మా పల్లెలోనే కొందరు తెలుగుదేశం పార్టీకి చెందినవారు మా మిద్దె పై ఉన్న గవాచీ ద్వారా కొంత బియ్యాన్ని గుమ్మారించ్చారు. వెనువెంటనే ఐదు నిమిషాల లోపే విజిలెన్స్ సిఐ నారాయణ తన బృందంతో వచ్చి నా రేషన్ షాప్ డోర్ తెరచి స్టాకును స్వాధీనం చేసుకున్నారు. గవాచి ద్వారా పోసిన బియ్యాన్ని విజిలెన్స్ అధికారులతో పాటు రెవెన్యూ సిబ్బందికి చూపించిన కూడా వినకుండా 70 కేజీలు అదనంగా ఉన్నట్లు చూపిస్తూ నా షాప్ పై 6 ఏ కేసు నమోదు చేశారు. విజిలెన్స్ ఏ నారాయణ రావు నేను ఎంత ప్రాధేయపడిన నాపై ఎదురుదాడికి దిగి తెలుగుదేశం పార్టీకి చెందిన వారికి బియ్యం అప్పగించారు. ఆర్థరైజేషన్ లేదని 6 కేసు రాశారు ... బాలే పెద్ద ఓబులేసు, గొల్లపల్లె, దప్పేపల్లి గ్రామం, లక్కిరెడ్డిపల్లి మండలం. నా రేషన్ షాప్ తనిఖీకి వచ్చిన విజిలెన్స్ సిఐ నారాయణరావు ఎటువంటి వ్యత్యాసాలు లేకపోయినా కేవలం ఆర్థరైజేషన్ లేదనే కారణం చూపిస్తూ నాపై 6 ఏ కేసు నమోదు చేశారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో ఒక్క షాపు కూడా నాలుగేళ్లుగా ఆర్థరైజేషన్ లేదనే విషయం తాసిల్దార్, ఆర్ ఐ కి కూడా తెలుసనే విషయం డీలర్ ఓబులేసు చెప్పినా వినకుండా నానా దుర్భాషలాడుతూ సీఐ ఇష్టం వచ్చినట్లు మాట్లాడినాడు. తెలుగుదేశం వారికి తొత్తులుగా మారి ఉద్యోగం చేస్తూ ఏ తప్పు లేకపోయినా కేసులు నమోదు చేస్తున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా లెక్కచేయకుండా తెలుగుదేశం వారి కి బియ్యం చక్కెర వంటి సరుకును అప్పగించడం జరిగింది. 703 దీన్నె పాడు నరసింహారాజు గారి పల్లెలోని చౌక దుకాణం ను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు. 703 ఏ నాగరాజు, నరసింహారాజు గారిపల్లి, రేషన్ డీలరు. 703 బి బాలే పెద్ద ఓబులేసు, గొల్లపల్లి దప్పేపల్లి గ్రామం, రేషన్ డీలర్. 703 సి నరసింహ రాజు గారి పల్లెలో టిడిపి నేతలు గవాచి ద్వారా కిందకు పోసిన బియ్యం. 703 డి నరసింహ రాజు గారి పల్లెలోని చౌక దుకాణం మిద్దెపై గవాచి వద్ద పడి ఉన్న బియ్యం.

# ఎమ్మెల్యే సత్యప్రభకు కృతజ్ఞతాభినందనలు తెలియజేసిన ఏపీ ఆర్ డి సి డైరెక్టర్ వెన్నా శివ





కృతజ్ఞతాభినందనలు

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాకు జీవితాంతం రుణపడి ఉంటానని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు, ఏపీఆర్డిసి డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) అన్నారు. కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి నుండి భారీ కార్ల ర్యాలీతో శంఖవరం మండలం కూటమి నాయకులతో కలిసి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ పెద శంకర్లపూడి టిడిపి కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యే సత్యప్రభను మర్యాదపూర్వకంగా కలిసి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభకి పుష్పగుచ్చం అందజేసి భారీ గజమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ వెన్నా శివను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడిగా,క్లస్టర్ ఇంచార్జిగా,మొదటి నుండి టిడిపి పార్టీలో కొనసాగుతూ పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడి పని చేయడమే కాకుండా నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉండే శివకి ఎమ్మెల్యే సత్యప్రభ ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవి కేటాయించి సముచిత స్థానం కల్పించడంతో పలువురు కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకుడు పర్వత సురేష్, జనసేన నాయకుడు జ్యోతుల శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్,శంఖవరం మండలం మాజీ టిడిపి అధ్యక్షుడు బద్ది రామారావు, కత్తిపూడి సొసైటీస్ అధ్యక్షుడు గాబు కృష్ణమూర్తి, అన్నవరం టిడిపి నాయకులు వీర్ల సూరిబాబు,బొమ్మిడి సత్తిబాబు,రాజాల చిట్టిబాబు,పలివెల సతీష్, మండపం టిడిపి నాయకుడు పోలం చిన్నా, కత్తిపూడి మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు,కంచిబోయిన శ్రీను,నాయకులు కొయ్యా రమణ,గాబు శివ, కేళంగి జన తదితరులు పాల్గొన్నారు.

# శంఖవరంలో కారుకొండ శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఊరేగింపు



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన శంఖవరం శ్రీకృష్ణ ఆలయం వీధిలో నెలకొల్పిన శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయం వద్ద ఆలయ ధర్మకర్త కారుకొండ శ్రీను ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు ఘనంగా ముగిసాయి.ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు గురువారం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విచిత్ర వేషధారణలతో, తీన్మార్ డప్పులతో,మంగళ వాయిద్యాలతో, హైదరాబాద్ వారిచే మహిళా నృత్య ప్రదర్శనలతో శ్రీ కనకదుర్గ అమ్మవారి శోభా యాత్ర గ్రామ పురవీధుల గుండా కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కారుకొండ శ్రీను మాట్లాడుతూ గత 19 సంవత్సరాలగా శ్రీ కనకదుర్గ అమ్మవారిని నెలకొల్పిన నాటి నుండి తామంతా సుభిక్షంగా ఉన్నామని తెలిపారు.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ఇక్కడ ప్రసిద్ధికెక్కారని మీడియాకి తెలిపారు.ఈ సందర్భంగా కొల్లుబోయిన సురేష్ మాట్లాడుతూ ఆలయ ధర్మకర్త కారుకొండ శ్రీను ఆధ్వర్యంలో ఈనెల 15న భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కారుకొండ గంగాభవాని, కారుకొండ నాగమాల, కొల్లుబోయిన అచ్చిరాజు, ఇసరపు వరప్రసాద్, మురుకుర్తి,లోవ సత్తిబాబు, బొట్టా గోపి, నక్కా గంగ నాగేశ్వరరావు తదితరులు ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు.

## కోట్ల హర్షవర్ధన్ రెడ్డి గారిని కోడుమూరు వైయస్సార్సీపి నేతలు పూలమాలతో సన్మానించారు



**(ప్రజాజ్యోతి న్యూస్) కోడుమూరు అక్టోబర్ 09** మా ప్రియతమ నాయకుడు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నగారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ ఈ సి) సభ్యుడిగా నియమించడం జరిగింది..ఈరోజు వై.మద్దిలేటి (కోడుమూరు వైఎస్ఆర్సిపి నాయకులు) మరియు కార్యకర్తలు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది

## చమర్తిని మర్యాదపూర్వకంగా కలసిన సహకార బ్యాంక్ నూతన కమిటీ

**పెదవీడు మరియు మట్లి గ్రామాలకు చెందిన సహకార బ్యాంక్ నూతనంగా ఎన్నికైన చైర్మన్లు మరియు డైరెక్టర్లు**



**రాజంపేట అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వీరబల్లి మండలానికి చెందిన పెదవీడు సహకార బ్యాంక్ ప్రెసిడెంట్ రఘునాధ మరియు డైరెక్టర్లు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సురేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన పెదవీడు సహకార సంఘం సొసైటీ మరియు తెలుగు తమ్ముళ్లు.వీరబల్లి మండలం మట్లి సహకార బ్యాంకుకు నూతనంగా ఎన్నికైన చైర్మన్ నాగరాజు నాయుడు మరియు డైరెక్టర్లు రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని మర్యాదపూర్వకంగా కలసి గజమాలతో ఘనంగా సన్మానించిన మట్లి సహకార సంఘం సొసైటీ. అనంతరం పెదవీడు మరియు మట్లి సహకార సంఘాలకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వీరబల్లి మండల సహకార సంఘాల్లో కూటమి ప్రభుత్వంలో రైతు సోదరులకు అందుబాటులో ఉంటూ చమర్తి ఆశయాల మేరకు సొసైటీ అభివృద్ధికి నిరంతరం వారి ఆశయ సాధన కోసం పాటుపడతామని తెలియజేస్తూ మాకు సహాయ సహకారాలు అందించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారికి ముఖ్యంగా ధన్యవాదాలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో వీరబల్లి టిడిపి మండల అధ్యక్షుడు, పెద్ద వీడు మరియు మట్లి గ్రామ పంచాయతీలకు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ లక్కిరెడ్డిపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 9,(ప్రజా జ్యోతి ప్రతినిధి)** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలంలో నీ ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష ,కార్యదర్శులుగా చరణ్ ,గణేష్ లను ఉపాధ్యక్షులుగా రెడ్డి ప్రకాష్, తేజ ,మణికంఠ లను సహాయ కార్యదర్శిలుగా వేణు, గంగాధర్ ,తరుణ్ లను కోశాధికారిగా నవకుమార్ను ఎన్నుకోవడం జరిగింది.

## నర్సీపట్నం జగన్ అన్న పర్యటన భారీ సక్సెస్

**వైఎస్ఆర్ సీపీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ**



**రామాపురం అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పోలీసుల ఆంక్షలు జననేతను ఆపలేవు. ఆంక్షలు విధిస్తే వైసీపీ శ్రేణులు క్యాడర్ కసిగా పని చేసే లాగా ఉన్నారు.వైసీపీ క్యాడర్ కూడ యాక్టివేట్ అయిన పరిస్థితి.కాగల కార్యాన్ని గంధర్వులు తీర్చడం అంటే ఇదేనేమో జగన్ అన్న బెంగుళూరు తాడేపల్లి తిరుగుతూ ఉంటే 50వసారి,60వ సారి బెంగుళూరు వెళ్ళారు అని పతాక శీర్షికలలో వ్రాస్తే అది అధికార కూటమికి నష్టం.జగన్ అన్న ఇంటికి జగన్ అన్న ఎన్నిసార్లు వెళితే అది ఎవరికి నష్టం లేదు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ నాయకుడిని అడ్డుకున్న. అది అధికార పార్టీకి నష్టం తప్పితే లాభం లేదు.జగన్ అన్న గతంలో అనుసరించిన ఫార్ములా ఇప్పుడు టీడీపీ అనుసరిస్తుంది. జగన్ అన్న ఇమేజ్ మరోసారి భారీగా దగ్గర ఉండి పెంచిన టీడీపీ కూటమి అని వైఎస్ఆర్ సీపీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ అన్నారు..

## వైసీపీ వి దిగజారుడు రాజకీయాలు

**కులాల మధ్య చిచ్చు పెట్టీ చలి కాచుకోవాలి అనుకుంటున్నారు**

**వైసిపికి రాజ్యాంగం అంటే గౌరవం లేదు**

**రాజ్యాంగ నిర్మాత పై ప్రేమ లేదు**



**రాజంపేట అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అంబేద్కర్ గారిని కూడా తమ స్వార్థం కోసం దహనం చేస్తున్నారు ఓట్ల కోసం దేనికైనా దిగజారే తత్వం వైసీపీ నాయకులది ప్రజలు బుద్ధి చెప్పినా,11 సీట్లు ఇచ్చినా రాష్ట్రం లో అశాంతి నెలకొల్పేందుకు భారీగా కుట్రలు పన్నుతున్నారు రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా సిద్ధం రాష్ట్రం అభివృద్ధి చెందుతూ ఉంటే ఓర్వలేక కుట్రలు పన్నుతున్నారు అంబేద్కర్ గారికి నిప్పు పెట్టిన వారికి,పెట్టించిన వాటికి తగిన గుణపాఠం చెప్తాం ఓట్ల కోసం దళితులను వాడుకోవడం కాదు,వారి జీవితాలు మార్చడం కోసం పనిచేయాలి వైసీపీ అరాచకాలు కూటమి ప్రభుత్వ హయాంలో సాగనివ్వం రాజంపేట టిడిపి ఇంచార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి గారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మంద శీను, రామమోహన్, తెలుగు యువత నిరుద్యోగ జేఏసీ కన్వీనర్, సిద్ధిక్. పలువురు నాయకులు పాల్గొన్నారురాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com